www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
శనివారం 19-8-2017



20

చెదరని సంతకం

● నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



ఫొటో కోటి భావాలకు ప్రతీక. గతించిన క్షణాల జ్ఞాపిక. అనుబంధాల దీపిక. ఇంకా చెప్పాలంటే కాలానికి సంకెల. ప్రకృతి క్యాన్వాస్‌పై ఏ దృశ్యమూ శాశ్వతం కాదు. కాలంతో పాటు ప్రతీదీ కరిగిపోక తప్పదు. అలా కరిగిపోయే ముందు ఒక్క కెమెరాకు మాత్రమే దొరికిపోతుంది. కాలం చెక్కిలిపై చెదరని సంతకమై నిలిచిపోతుంది.

నేడు ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక దృశ్యమాలిక మధ్య పేజీలో..

ఆటో బోల్తా..

3లో

● విద్యార్థులకు గాయాలు

నెత్తు'రోడ్డు'తున్నది!

● ప్రమాదాల నిలయంగా జిల్లా కేంద్రం
● అతివేగం, నిర్లక్ష్యమే కారణం
● ట్రాఫిక్ నిబంధనలు బేఖాతరు
● అటకెక్కిన రోడ్ల విస్తరణ
● ఆరు నెలల్లో 30 మంది మృతి



బెల్లంపల్లి చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం (ఫైల్)

అతివేగం, నిర్లక్ష్యం, మద్యం మత్తు.. ఏదైతేనేం జిల్లాకేంద్రం మంచిర్యాల నెత్తురోడుతున్నది. ఆరు నెలల్లో వివిధ రోడ్డు ప్రమాదాల్లో ఏకంగా 30 మంది మృతిచెందడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. రద్దీ కనుగుణంగా రోడ్లను విస్తరించకపోవడం, వాహనాల సంఖ్య పెరిగిపోవడం, పలు కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుచేయకపోవడం, కొన్నిరోడ్ల వెంట వీధిలైట్లు లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణమని తెలుస్తున్నది.


9లో - మంచిర్యాల క్రైం

'ప్రాణహిత'పై కదలిక!

● వన్యప్రాణి సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుకు
● ఎకో వంతెనల నిర్మాణానికి రూ.444 కోట్లు
● త్వరలోనే అటవీశాఖ అనుమతులు
● పుంజుకోనున్న పనులు

ప్రాణహిత ప్రాజెక్టుపై మరోసారి కదలిక మొదలైంది. వన్యప్రాణి సంరక్షణ కోసం తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ముందకు వచ్చింది. రిజర్వ్ ఫారెస్ట్‌లో కాలువలపై జంతువులు తిరిగేందుకు అనుకూలంగా రూ.444 కోట్లతో ఎకో వంతెనలు నిర్మిస్తామని కేంద్రానికి నివేదించింది. దీనిపై సానుకూలత వ్యక్తం కాగా, త్వరలో అటవీశాఖ అనుమతులు రానున్నాయి. అంతా అనుకున్నట్లు జరిగితే ఒకటి, రెండు నెలల్లో నిర్మాణ పనులు పుంజుకోనున్నాయి.

9లో (ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)




నెన్నెల మండలం
జంగాల్‌పేట వద్ద
నిలిచిన కాలువ పనులు

రోడ్డు ప్రమాదాల నివారణకు

పకడ్బందీ చర్యలు

● ఆర్‌టీవో వివేకానందరెడ్డి



మందమర్రి: జిల్లాలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోకుండా తమ సిబ్బంది పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారని మోటార్ వాహనాల తనిఖీ జిల్లా అధికారి వివేకానందరెడ్డి అన్నారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలను, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.



ప్ర : మద్యం తాగి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నవారిపై ఎలాంటి కేసులు నమోదు చేస్తున్నారు?

అధికారి :మద్యం తాగి వాహనాలు నడిపితే నిబంధనల ప్రకారంగా వారిపై తగు చర్యలు తీసుకుంటున్నాం. ఆల్కాహాల్ కంటెంట్ 30శాతం దాటితే నాలుగు నెలలు జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తున్నాం. ఈ శిక్ష జడ్జిల తీర్పు ఆధారంగా మూడు నెలలు లేదా సంవత్సరం వరకు ఉండే అవకాశాలు ఉన్నాయి. అంతేగాకుండా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని వారిపై కూడా కేసులు నమోదు చేస్తున్నాం.

ప్ర : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

అధికారి : రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి ద్విచక్రవాహనదారులతో పాటు ఇతర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నాం. ప్రధాన కూడళ్ల నుంచి మొదలుకొని పెట్రోల్‌బంక్‌ల వద్ద వాహనదారులకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నాం. ముఖ్యంగా ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే జరిగే ప్రమా దం ఎలా ఉంటుందో తెలియజేస్తున్నాం. వంద రోడ్డు ప్రమాదాలు జరిగితే అందులో 80శాతం తలకు గాయమై మృతి చెందినవారే ఉంటన్నారు. కారు, సుమోలు, ఇతర పెద్ద వాహనాలు నడిపే వారు సేఫ్ బెల్ట్ పెట్టుకోవడం ద్వారా ప్రమాదం నుంచి రక్షించబడతారు. పాఠశాలల్లో కూడ 8 నుంచి 9వ తరగతుల వారికి రోడ్డు సేఫ్టీ క్లబ్‌ను ఏర్పాటు చేశాం. సినిమాహాళ్లలో స్లైడ్స్ వేయిస్తున్నాం.

ప్ర: ఫిట్‌నెస్ లేని వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? లైసెన్స్ కోసం వచ్చే వాహనదారుడికి ఎన్ని రోజుల్లో లైసెన్స్ ఇస్తున్నారు?


అధికారి : జిల్లాలో ఫిట్‌నెస్ లేని వాహనాలపై వాహనం చట్టం ప్రకారంగానే చర్యలు తీసుకుంటున్నాం. పాఠశాలల, కళాశాలల బస్సులను ప్రత్యేక పరిశీలనతో పాటు ఫిట్‌నెస్‌లేకపోతే వాటిని పక్కన పెడుతున్నాం. లైసెన్స్ కోసం వచ్చే వాహనదారులకు ఆరు నెలల లోపు అందజేస్తున్నాం. రోజుకు తమ కార్యాలయానికి 30 మందికి పైగా వాహనదారులు వస్తుండగా 20 మంది అర్హత సాధిస్తున్నారు. ఆన్‌లైన్‌లో వీరికి 20 ప్రశ్నలతో పరీక్ష నిర్వహిస్తాం. 12 ప్రశ్నలకు జవాబు చెబితేనే లైసెన్స్ అర్హత ఉంటుంది. ఆరు నెలల అనంతరమే వినియోగదారులకు పర్మనెంట్ లైసెన్స్ అందజేస్తున్నాం.

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడుల వైపు

ఉద్యోగుల చూపు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక సంస్కరణల ప్రభావంతో ప్రజల్లో పెట్టుబడులవైపు ఆకర్షితుల్ని చేస్తు లాభాలకోసం కొత్తమార్గాలు అన్వేషింపజేస్తున్నాయి మ్యూచువల్ ఫండ్స్. వ్యాపార దిగ్గజాలే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు సైతం వీటిపై దృష్టి సారిస్తున్నారు. గత నెలలో బ్యాం కుల వడ్డీ రేట్లను రిజర్వు బ్యాంకు తగ్గించడంతో పాటు పది నెలల క్రితం పెద్ద నోట్లు రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా నేపథ్యంలో పొదుపు చేద్దామనే ఆలోచన ఉన్న ఉద్యోగులు ఇతర వర్గాల వారు దీర్ఘకాలంలో లాభంచేకురేలా వివిధ పథకాలను ఎంచుకుంటున్నారు. షేర్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ పై వారికున్న ఆసక్తి దృష్ట్యా పలు షేర్ మార్కెట్ నిర్వాహకులు వారిని పెట్టుబడులవైపు మళ్లించేందుకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. మ్యూచువల్ ఫండ్స్, షేర్ మార్కెట్లల్లో పెట్టుబడులు పెట్టేందుకు జిల్లాలకు చేందిన ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.


\- నిర్మల్ కల్చరల్



మ్యూచువల్ ఫండ్ కార్యాలయం

● బ్యాంకుల వడ్డీ తగ్గింపు ప్రభావం

● షేర్ మార్కెట్‌లో దీర్ఘకాలిక లాభం



మార్కెట్‌లో వివిధ కంపెనీలు ప్రకటించే షేర్లు కొనుగోలు చేయడానికి దీర్ఘకాలిక పెట్టుబడులు లాభాలు చేకుర్చుతాయని బిజినెస్ విశ్లేషకులు చెబుతున్నారు. దేశ ఆర్థిక రంగంలో చోటుచేసుకునే మార్పులననుసరించి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు లాభాల బాట పట్టిస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. నూతన ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు స్టాక్ మార్కెట్ పై ప్రభావం చూపుతున్నందున మంచికంపెనీలు ఎంపిక చేసుకుని దీర్ఘకాలిక పెట్టుబడులు శ్రేయస్కరమని చెబుతున్నారు. తక్కువకాలం షేర్లు కొనుగోలు, అమ్మకాలు జరిపినట్లైతే మదుపరులు నష్టపో యో అవకాషాలున్నాయి. కనీసం 5 నుంచి 10 సంవత్సరాల వరకు పెట్టుబడులు పెట్టినట్లైతే పది నుంచి 14 శాతం వరకు లాభాలు చేకురుతాయని పేర్కొంటున్నారు రాబోయే రోజుల్లో యేటా 14 నుంచి 16 శాతం లాభాలు లభించనున్నట్టు విశ్లేషకుల మనోగతం. మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ భాగస్వామ్య పెట్టుబడులు, రైల్వే కంపెనీలు, రక్షణరంగం పరిశ్రమల షేర్లు కొనుగొళ్ళు చేయడం ఉత్తమమైనవిగా వారు విశ్లేషిస్తున్నారు. అంతేగాకుండా బ్యాంకుల్లో జమచేసే పెట్టుబడులపై వచ్చే వడ్డీకి ఆదాయపు పన్ను వర్తిస్తున్నందున షేర్లు కొనుగోళ్ళు చేసేందుకు స్థానికులు ఆసక్తి చూపుతున్నారు.

● మ్యూచువల్ ఫండ్స్‌తో లాభాల బాట...

వివిధ పేరెన్నిక గన్న కంపెనీల్లో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెడితే లాబాలు పొందే అవకాశాలు ఉంటాయి. ప్రభుత్వం విడుదల చేసే డెబిట్ బాండ్స్ కొనుగోలు చేస్తే ప్రయోజనాలు ఎక్కువ ఉంటాయని నిపుణులు తెలియ పరుస్తున్నారు. పది నుంచి 15 ఏళ్ల పథకాల్లో సుమారు 25 శాతం వృద్ధి ఉంటుందని విశ్లేషిస్తున్నారు. సిస్టమెటిక్ ఇన్‌వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా నెలవారీగా చెల్లించి మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టవచ్చు. పైగా ఈక్విటీలిస్టెడ్ సేవింగ్స్ స్కీంలో పెట్టుబడులలో మ్యూచువల్ ఫండ్స్ కొనుగోలు చేస్తే సెక్షన్ 80సీ ప్రకారం ఆదా యం పన్ను రాయితీ లభించనుంది. మ్యూచ్‌వల్ ఫండ్స్‌లో పెట్టుబడులకు గ్యారెంటీ ఉంటుంది. షేర్లు కొనుగోలు చేసినట్లయితే మార్కెట్ ఆధారంగా లాభనష్టాలు ఉంటాయి.

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు సురక్షితం..

ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు పొదుపు చేసేందుకుగాను మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడితే ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్స్ వైపే మదుపరులు మొగ్గుచుపుతున్నారు. ఉద్యోగులతో పాటు ప్రొఫెషనల్స్ కూడా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు. పైగా ఆదాయం పన్ను 80సీ ప్రకారం సెవింగ్స్ లో రాయితీ పొందపరుచవచ్చు షేర్ మార్కెట్‌లో లాభాలు ప్రభుత్వ విధానాలు, మార్కెట్ హెచ్చుతగ్గులపై ఆధారపడి ఉంటాయి.



\- కె. నాగేంద్ర ప్రసాద్ ఎంబీఏ, జెన్ మనీ నిర్వాహకుడు

ఆధ్యాత్మికం

దుర్గామాతకు దీపారాధనతో సకల శుభాలు...



మందమర్రి : దుర్గామాత అమ్మవారికి పూజలు చేస్తే శత్రునాశనంతో పాటు సకల దోషాలు తొలగిపోతాయి. కాల సర్పదోష నివారణ, సౌభాగ్య ప్రాప్తి లభిస్తుంది. విశేషంగా కుజదోశం, కాలసర్ప దోషం ఉన్న వారు రాహు కాలంలో శుక్ర, మంగళ వారాల్లో అమ్మవారిని నిమ్మకాయ ప్రమిదలు తయారు చేసి ఆవు నెయ్యితో దీపారాధన చేస్తే అంతా మేలు జరుగుతుంది. అంతే కాకుండ అమ్మవారికి ప్రీతికరమైన నారింజ పలంతో పూజలు చేస్తే అష్ట అయురారోగ్యాలు, సకల సంపదలు కలుగుతాయి. నిష్టతో పూజలు చేసే వారికి అమ్మవారి ఆశీస్సులతో పాటు ఇంటిలో సుఖ సంతోషాలు శోభిల్లుతాయి. ప్రధానంగా విజయదశమికి ముందు నవరాత్రి ఉత్సవాల సందర్బంగా తప్పకుండా నిష్టతో ఈ పూజలు చేస్తే వారికి జ్ఞానం, నిగ్రహ శక్తి, సంపద, ఐశ్వర్యాలతో పాటు కోరికలు సైతం నెరవేరుతాయి.

Employee Voice

ఉద్యోగి వాయిస్

సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

\- మామిల్ల శివరామకృష్ణ, టీటీయూ భీమిని మండల అధ్యక్షుడు



మందమర్రి : ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని(సీపీఎస్)పాలక వర్గాలు రద్దు చేయకపోతే ఉద్యోగ ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టాల్సి వస్తుంది. ఈ పెన్షన్ విధానం వల్ల ఎన్నో విధాలుగా నష్టపోతున్నామని, ఉద్యోగ ఉపాధ్యాయులు పాలకవర్గాలకు, అధికారులకు విన్నవిస్తూనే ఉన్నారు. ఈ పెన్షన్‌కు సంబంధించి డబ్బులను షేర్ మార్కెట్‌లో పెట్టడం, షేర్ మార్కెట్ పడిపోతే డబ్బులు లేక ఇవ్వకపోవడం లాంటి పద్ధతి ఒక విధంగా జూదం లాంటిదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం దారుణం. దీంతో ఉద్యోగ విరమణ పొందిన తరువాత పెన్షన్ లేక వీధిన పడే పరిస్దితులు తలెత్తుతాయి. గతంలో ఉన్నటువంటి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం వల్ల ఎవరికీ ఇబ్బందులు ఉండదు. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించాలి.

విద్యుదాఘాతంతో రైతు మృతి


మురిమడుగుల వెంకన్న మృతదేహం

జన్నారం: మండలంలోని మొర్రిగూడెం గ్రామానికి చెందిన మురిమడుగుల వెంకన్న (38) అనే రైతు శుక్రవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఎస్సై రమేష్‌గౌడ్ తెలిపిన ప్రకారం.. మొర్రిగూడెం గ్రామానికి చెందిన రైతు వెంకన్న కామన్‌పెల్లి గ్రామ శివారులో తనకున్న రెండెకరాల పొలానికి నీరు పెట్టేందుకు శుక్రవారం ఉదయం వెళ్లాడు. అటుగా వెళ్లిన నాయకపు గూడెం గ్రామానికి చెందిన రైతు వెంకన్న మృతి చెంది ఉండడం గమనించి కుటుంబీకులకు సమాచారం అందజేశాడు. మృతుడు వెంకన్న విధ్యుత్ స్తంభం నుంచి మోటార్ వరకు ఉన్న సర్వీస్ వైర్ వెంట ఉండే జేవైర్ కాళ్లకు తగలడంతోనే విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతుడికి భార్య వనిత, 4 సంవత్సరాల బాబు ఉన్నాడు.

ఆటో బోల్తాపడి విద్యార్థులకు గాయాలు

దండేపల్లి: మండలంలోని కాసిపేట గ్రామ శివారులో గురువారం సాయంత్రం పాఠశాల విద్యార్థులను తీసుకు వెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న నలుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. వెల్గనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలో చుదువుకుంటున్న కాసిపేట గ్రామానికి చెందిన కొందరు విద్యార్థులు నిత్యం ఆటోలో పాఠశాలకు వెళ్లి వస్తుంటారు. అదే క్రమంలో గురువారం పాఠశాలకు వెళ్లి ఇంటికి ఆటోలో వస్తు న్నారు. గూడెం నుంచి మ్యాదరిపేట వరకు రింగ్ రోడ్డు మరమ్మతుల పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కాసిపేట గ్రామ శివారులో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కాసిపేటకు చెందిన వేముల అఖిల, కళ్లెం హర్షిత, నికిత, రేణి పద్మలకు గాయాలయ్యాయి. గాయపడిన విద్యార్థులను స్థానికులు లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వారిని మెరుగైన చికిత్స కోసం కరీంనగర్, మంచిర్యాల ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రులను దండేపల్లి తహసీల్దార్ దత్తుప్రసాద్ రావు, వెల్గనూర్ సర్పంచు లింగాల తిరుపతి పరామర్శించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసినట్టు దండేపల్లి ఎస్సై తోట సంజీవ్ తెలిపారు.


విద్యార్థులను పరామర్శిస్తున్న తహసీల్దార్

ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

కోటపల్లి: మండలంలోని రాంపూర్ వద్ద రహ దారిపై శుక్రవారం ఆటో బోల్తాపడి పలువురికి గాయాలయ్యాయి. చెన్నూర్ నుంచి బబ్బెరచెల్కకు నలుగురు ప్రయాణికులు ఎరువుల బస్తాలతో బయల్దేరిన ఆటో మార్గమధ్యలో రాంపూర్ వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న బబ్బెరచెల్కకు చెందిన నిట్టూరి చిన్నయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఆసరెల్లి అంకయ్య, జిమ్మిడి తిరుపతి, డ్రైవర్ అం కయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయ పడిన చిన్నయ్యను 108 అంబులెన్సులో చెన్నూర్ ఆసుపత్రికి తరలించారు. కాగా వర్షం కురుస్తుం డటంతో అదుపుతప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు.

పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగిద్దాం

తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కేసరి ఆంజనేయులుగౌడ్


పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్ రూరల్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దామని తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కేసరి ఆంజనేయులు గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 350 ఏళ్ల క్రితమే దళిత బహుజనులను పాపన్న ఏకం చేశారన్నారు. వరంగల్, భువనగిరి, గోల్కొండ కోటలతో పాటు 35 కోటలను జయించి పరిపాలించాడని పేర్కొన్నారు. దళిత బహుజనులు పోరాడి సాధించుకున్న తెలంగాణలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్పించాలని, పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.10 వేల కోట్లు కేటాయించాలన్నారు. జీవో 560 ప్రకారం సొసైటీ, టీఎఫ్‌టీలకు 5 ఎకరాలు ఈత, తాటిచెట్ల పెంపకానికి ఇవ్వాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కర్ణగౌడ్, గౌడ సంఘం నాయకులు ప్రవీణ్‌గౌడ్, రవీందర్‌గౌడ్, మంజుల ప్రవీణ్‌గౌడ్, కేదారిగౌడ్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కడతల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ రావు, బీజేపీ నాయకుడు ఖాండ్రే విశాల్, గిరిజన నాయకుడు సూరు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం: ఇద్దరిపై కేసు నమోదు

చింతలమానెపల్లి: మం డలంలోని గూడెం గ్రామంలో బెల్టు షాపు నిర్వహించడానికి కాగజ్ నగర్ నుంచి తీసుకు వచ్చిన మద్యాన్ని గ్రామస్థులు పట్టుకున్నారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అం దించగా ఎస్సై రాజ్‌కుమార్ గూడెం గ్రామానికి వెళ్లి కస్తూ రి అశోక్ రెడ్డి, తిరుపతి రెడ్డిల ఇళ్లలో సోదాలు నిర్వహించి 40 మద్యం కార్టన్లను స్వాధీనపర్చుకున్నారు. కేసు నమో దు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.


పోలీసులు స్వాధీనపర్చుకున్న మద్యం బాటిళ్లు

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి


మృతి చెందిన భాగ్య

కన్నెపల్లి: మండలంలోని ఐరెపల్లి గ్రామానికి చెందిన వనబోయినపల్లి భాగ్య(46) శుక్రవారం ఉదయం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. భాగ్య ఉదయం వాకిలి ఊడుస్తున్న సమయంలో ఇంటి ముందు పడి ఉన్న డిష్‌వైర్‌ను పక్కకు తీసే క్రమంలో డిష్‌వైర్ సపోర్ట్ వైరుకు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.

డిష్ యజమాని నిర్లక్ష్యంతోనే మహిళ మృతి చెందిందని మృతురాలి బంధువులు రహదారిపై ధర్నా చేశారు. డిష్ యజమానిపై చర్యలు తీసుకొని మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సై లక్ష్మణ్ సర్ది చెప్పడంతో ధర్నాను విరమించుకున్నారు. బాధిత కుటుంబాన్ని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొడేటి అశోక్, వీరాపూర్ అశోక్‌గౌడ్ పరామర్శించారు.


ధర్నా చేస్తున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు

'ఏఐకేఎంఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి'

మంచిర్యాల క్రైం: అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా జనరల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లా భైంసాలో ఈ నెల 23న ఏర్పాటు చేసిన సమావేశానికి రైతు బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేపట్టే పోరాటాలపై కార్యాచరణ రూపొందించడం కోసం ఈ సమావేశం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాల నుంచి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కనీస పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని ధర్నా

శ్రీరాంపూర్: సింగరేణిలో కనీస పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపటారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నర్సింహరావు మాట్లాడుతూ 01-07-2016 నుంచి కొత్త వేతనాలు, పెన్షన్లు అమలు కావాల్సి ఉన్నా ఇంతవరకు వాటి ఊసేలేదన్నారు. ఒక మెడికల్ స్కీంపై అన్ని సంఘాలు సంతకాలు పెట్టాయని, కానీ వాటిని పెన్షనర్ల సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని పేర్కొన్నారు. పెన్షన్ స్కీం అమలులోకి వచ్చి 20ఏళ్ళు గడుస్తున్నా ఇంతవరకు పెన్షన్ పెంచిన పాపాన పోలేదన్నారు.

కనీస పెన్షన్ ఆనాడు రూ.350లుగా నిర్ణయిస్తే ఇప్పటికి అదే కొనసాగుతుందన్నారు. ఓ వైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న సమయంలో పెన్షనర్లు నిత్యావసర వస్తువులు కొనుగోలు చేయలేక కడుపులు మాడ్చుకుంటూ పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కోలిండియాలో అమలు చేస్తున్న మాదిరిగా సింగరేణిలో కూడా కనీస పెన్షన్ 10వేలు అమలు చేస్తే పెన్షనర్లకు న్యాయం జరుగుతుందన్నారు. లేని పక్షంలో పెన్షనర్లు అర్ధాకలితో అలమటించాల్సిన దుస్థితి కనిపిస్తుందన్నారు. భూగర్భ గనిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బొగ్గు ఉత్పత్తి చేస్తూ దేశానికి వెలుగులు అందించిన రిటైర్డు అయిన సింగరేణి కార్మికులకు చాలిచాలని పెన్షన్‌తో వారి జీవితాలు చీకటిమయంలో మగ్గుతున్నాయన్నారు. పెన్షనర్లకు మెరుగైన వైద్య సదుపాయం, కార్మికులకు ఓపీ చికిత్సకు సంవత్సరానికి రూ.25వేలు ప్రకటించి ఎలాంటి షరతులు లేకుండా కార్మికుని ఎకౌంట్‌లో జమ చేయాలన్నారు. నిమొకోలసీస్, హార్ట్, లీవర్, కిడ్నీ, పెరాల్‌సీస్, క్యాన్సర్ లాంటి మొండి జబ్బులపై మెరుగైన వైద్య సదుపాయాలు తప్పనిసరిగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కుమారస్వామి, ఉప కార్యదర్శి హనుమంతరెడ్డి, కార్యదర్శి బింగి రాజేశం, గొడ్డెటి రాయలింగు, కాదాసి అంజయ్య, బొడ్డు ప్రకాశం, తిప్పారపు సమ్మయ్య పాల్గొన్నారు.

పొలాల పండగను విజయవంతం చేయాలి

మంచిర్యాల క్రైం: ఈ నెల 20 ఆదివారం నిర్వహించే నేతకాని పొలాల పండగ జాతరను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు గందం శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేతకాని కుల బాంధవ్యులు అధిక సంఖ్యలో హాజరై ఈ జాతరను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు దుర్గం అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మంచిర్యాల క్రైం: మంచిర్యాల బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో ఓ లార్జ్‌లో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేసినట్లు సీఐ సుధాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..... గురువారం రాత్రి లార్జ్‌లో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 9 మందితో పాటు 9 సెల్‌ఫోన్‌లను వారి వద్ద నుంచి రూ. 9,1018 స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.

'జన్నారంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి'



సంతకాల సేకరణ జరుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నేతలు

జన్నారం: మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షుడు నీరటి రాకేష్ అన్నారు. డిగ్రీ కళాశాల కోసం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మండలంలో ఇంటర్ చదివే విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంటుందని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే అన్ని విధాలుగా మండలం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి చంద్రశేఖర్, నాయకులు రవి, రమేష్, రాజేశ్వర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

'పిల్లలందరికీ ఎంఆర్ టీకా వేయించాలి'



దండేపల్లి కస్తూర్బా విద్యాలయంలో టీకాలు వేస్తున్న వైద్యురాలు

జన్నారం: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఎంఆర్ టీకా వేయించాలని జన్నారం సర్పంచ్ అనసూయ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్క టీకా రెండు వ్యాధులకు పని చేస్తుందన్నారు. తల్లిదండ్రులు దగ్గర ఉండి టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బన్సిలాల్, లక్ష్మణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి మండలంలో..

దండేపల్లి: ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలతోనే మిజిల్స్, రూబెల్లా వ్యాధులను నివారించవచ్చని దండేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కిరణ్మయి అన్నారు. దండేపల్లి కస్తూర్బా బాలికల విద్యాలయం, మదాపూర్, వెల్గనూర్ పాఠశాలలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ ప్రైవేటు, విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు. ఈసందర్భంగా వైద్యురాలు కిరణ్మయి మాట్లాడుతూ ఎంఆర్ టీకాలు సెప్టెంబర్ 25 వరకు వేస్తామన్నారు. రుబెల్లా సోకిన మహిళకు పుట్టబోయే శిశువుకు జనన లోపాలు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. దీంతో అంధత్వం, వినికిడి లోపం తదితర సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. తట్టు, పొంగు ప్రాణాంతకమైన వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి తప్పకుండా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మ్యాదరిపేట ఎంపీటీసీ సభ్యుడు చొప్పదండి రమేష్, సర్పంచ్ జ్యోతి, కస్తూర్బా విద్యాలయ ప్రత్యేక అధికారి మంజుల, వెల్గనూర్ పాఠశాల హెచ్ఎం సర్ధార్‌ఆలీ, సిహెచ్‌వో పండరీనాథ్, హెల్త్ సూపర్‌వైజర్ జ్ఞానేశ్వర్లు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి



సర్వాయిపాపన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మంచిర్యాల క్రైం: మంచిర్యా పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సామాజిక, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఐబీ విశ్రాంత భవనంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌పీఐ నాయకులు గుమ్ముల శ్రీనివాస్, ఏఐడీఆర్ఎఫ్ నాయకులు మోతె రాజలింగు, నాయకులు, గొడిసెల రాజారాం, మనోహర్, సతీష్‌కుమార్, చందు, లక్ష్మణ్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

జన్నారం మండలంలో..

జన్నారం: పాపన్నగౌడ్ సేవలు మరువలేనివని పొలాల నర్సాగౌడ్ అన్నారు. మండలంలోని కలమడుగు గ్రామంలో శుక్రవారం సర్వపాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వపాపన్నగౌడ్ చేసిన సేవలు గీత కార్మికులు మరువలేరని అన్నారు. రానున్న రోజుల్లో మండల కేంద్రంలో ధర్మారం చౌరస్తాలో పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట నాయకులు నారాయణగౌడ్, నర్సాగౌడ్, రాజాగౌడ్, లింగాగౌడ్, సతీష్‌గౌడ్, రవిగౌడ్, అంజాగౌడ్, సత్యాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాల అందజేత..

దండేపల్లి: దండేపల్లి మండలంలో 20 మంది మెరిట్ విద్యార్థులకు పలువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రోత్సాహకాలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను ప్రోత్సాహించేందుకు చేయూతనందిస్తామని హైదరాబాద్ పొలరిస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉద్యోగులు ప్రశాంత్‌రెడ్డి, నీరజరెడ్డి అన్నారు. ఫోలోరిచ్ స్టాఫ్టవేర్ కంపెనీ ఉద్యోగుల ఆధ్వర్యంలో దండేపల్లి, రెబ్బనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిది, పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వెయ్యి చొప్పున రూ.20 వేల చెక్కులను వారు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలో చదువుకునే విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిద్దేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు కూడా పోటితత్వంతోనే చదువుకుని ఉన్నత రంగాల్లో రాణించేల కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి సమయంను వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుకొని రాణించాలన్నారు.

ఈకార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సినియర్ అసిస్టెంట్ ఆయిల్ల నర్సయ్య, పిఎంవో మొగిళి, పాఠశాల ప్రదానోపాధ్యాయులు పాండురంగప్ప, ఉపాధ్యాయులు నర్సయ్య, వరలక్ష్మి ఉన్నారు.

కార్మికవాడల్లో స్వచ్ఛపక్వాడ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న శ్రీరాంపూర్ జీఎం సుభాని

శ్రీరాంపూర్: స్వచ్ఛపక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీరాంపూర్ జీఎం సుభాని ఆధ్వర్యంలో శ్రీరాంపూర్‌లోని కార్మికవాడల్లో అధికారులు, సింగరేణి పాలిటెక్నిక్ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కార్మిక వాడల్లో చెత్త నిల్వలు పేరుకపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. అలాగే డ్రైనేజీలను శుభ్రం చేస్తూ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి కార్మిక కాలనీల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఎస్‌ఓటుజీఎం సత్యనారాయణ, ఏజీఎం ఫణి, డీవైజీఎం పర్సనల్ కిరణ్, టీబీజీకేఎస్ నాయకుడు అశోక్, డీవైపీఎం తుకారాం, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రావు పాల్గొన్నారు.

మంచిర్యాల సీఐ బదిలీ

మంచిర్యాల క్రైం: మంచిర్యాల సీఐ దామెర సుదాకర్ శుక్రవారం బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సీఐ సుధాకర్‌ను రామగుండం వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సీఐ సుధాకర్ మంచిర్యాలలో 22 నెలలు విధులు నిర్వర్తించారు. కాగా మంచిర్యాల ఇంచార్జీ సీఐగా రూరల్ సీఐ ప్రమోద్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు.

ఏఐటీయూసీలో చేరికలు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఆర్కె-7గనికి చెందిన పలువురు బదిలీ వర్కర్లు ఏఐటీయూసీ కార్యదర్శి కిషన్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కార్మికుల హక్కులు కాపాడేది కేవలం ఏఐటీయూసీ అని గ్రహించిన కార్మికులు ఏఐటీయూసీ సిద్దాంతాలకు ఆకర్షితులై ఏఐటీయూసీలో చేరడం జరుగుతుందన్నారు. అలాగే ఈ నెల 20న సాయంత్రం నర్సయ్య భవన్‌లో నిర్వహించే సమావేశంలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని మైనింగ్ స్టాఫ్ కార్యదర్శి రాజేశ్వర్‌రావు కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు అరుణ్, జంగంపల్లి తిరుపతి, ప్రవీన్‌కుమార్, శ్రీధర్, మధూకర్, సత్యనారాయణ ఉన్నారు.

సినిమా గైడ్

మంచిర్యాల



వెంకటేశ్వర	జయ జానకి నాయక
శ్రీనివాస్	ఫిదా
లక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
మయూరి	గౌతమినంద
సీసీసీ:	
తిరుమల	లై
దేవి	నేనే రాజు నేనే మంత్రి

విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకా

మందమర్రి రూరల్: మండలంలోని పొన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నివారణ కొరకు వైద్య బృందం విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు రవి, ఎంఈవో జాడి పోశయ్య మాట్లాడుతూ ఎంఆర్ టీకాలను విద్యార్థులు వేయించుకోవాలని సూచించారు. తట్టు, రుబెల్లా వ్యాధులను పూర్తిగా నివారించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎంఆర్‌టీకాను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఈ టీకా విజయవంతం అయిందని 9 నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు ఈ టీకాను వేయించాలని తెలిపారు.సెప్టెంబర్ 23 వరకు ఈ టీకాలను అంగన్‌వాడీ సెంటర్‌లలో వేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పొ న్నారం గ్రామసర్పంచ్ ఉమాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ శ్యామల, ఏఎన్ఎంలు శంకరమ్మ, మల్లిక, ఉపా ధ్యాయులు ప్రవీణ్, మధుబాబు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




టీకా వేసిన అనంతరం విజయ సంకేతం చూపుతున్న విద్యార్థులు, వైద్య సిబ్బంది, మందమర్రి మండలంలో..

● **భీమారంలో..**

భీమారం : మీజిల్స్, రూబెల్లా వ్యాధులకు ముందస్తు నివారణ టీకాలు (ఎంఆర్) ను భీమారం మండలంలో శుక్రవారం ప్రారంభించారు.

ఈ వ్యాధులు ప్రాణాంతకం కాకున్నప్పటికీ వాటి తీవ్రత పెరిగితే విద్యార్థులకు ప్రా ణహాని ఉంటుందని, ఇది భవిష్యత్తులో సోకకుండా ఉం డేందుకు ముందస్తు నివారణగా ఈ టీకాలు వేస్తున్నట్లు ఏఎన్ఎం కృష్ణవేణి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాల, గుడ్‌మార్నింగ్ గ్రామర్ హైస్కూల్, ఆశ్రమ పా ఠశాల, కస్తూర్బా పాఠశాలల్లో 15 సంవత్సరాల్లోపు బాల బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశా వర్కర్లు, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

సండ్రోన్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం



గ్రామస్థులకు పరీక్షిస్తున్న వైద్యులు

మందమర్రి రూరల్: మండలంలోని సారంగపల్లి గ్రామ పంచాయతీలోని సండ్రోన్‌పల్లిలో శుక్రవారం సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 54 మంది గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వైద్యుడు జనార్ధన్‌రావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు పడకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ స్టాఫ్ నర్సు అరుణ సుందర్, సీనియర్ శానిటరి ఇన్‌స్పెక్టర్ రాజనర్సు, వైద్యసిబ్బంది కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్‌ను నియమించాలి

● **ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సంపత్**

మందమర్రి రూరల్: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌ను నియమించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వాసాల సంపత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల్లో భూములు అమ్మిన, కొన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని సందర్భాల్లో గ్రామస్తులు గొడవలు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి సర్వేయర్‌ను నియమించాలని తహసీల్దార్‌ను, అధికారులను కోరారు.

‘విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ’

కోటపల్లి : ఇప్పటి నుంచే పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధవహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సహాయ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చంద్రమోహన్ అన్నారు. శుక్రవారం కోటపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులు తరగతులకు గైర్హాజరు కాకుండా చూడాలన్నారు. ప్రతి రోజు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం తరగతుల్లో కొనసాగుతున్న విద్యావిధానం, విద్యార్థుల అభ్యసన స్థాయి, మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యదాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

రామకృష్ణాపూర్: పట్టణంలోని సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాల ఎదుట పెరిగిన పిచ్చి మొక్కలను శుక్రవారం టీఆర్ఎస్వీ నాయకులు తొలగించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో పెరిగిన మొక్కలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు పట్టణ టీఆర్ఎస్వీ అధ్యక్షుడు జిలకర మహేష్ అన్నారు. కార్యక్రమంలో పట్టణ టీఆర్ఎస్వీ నాయకులు లక్ష్మీకాంత్, కందికొండ సాయి కుమార్, పెరుక నరేందర్, అరుణ్, తేజరెడ్డి, సంతోష్, కరుణాకర్, రవికుమార్, స్వామి, 5వ వార్డు సభ్యులు మేకల సుధాకర్, జాన్‌పట్ల సారయ్య పాల్గొన్నారు.



పిచ్చిమొక్కలను తొలగిస్తున్న టీఆర్ఎస్వీ నాయకులు

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

చెన్నూర్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని శుక్రవారం చెన్నూర్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని జగన్నాథస్వామి ఆలయ ప్రాంతంలో చెన్నూర్ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ పాపన్నగౌడ్ అని, ఆయన చేసిన సేవలను వెంకటేశ్వర్‌గౌడ్ కొనియాడారు. కార్యక్రమంలో గౌడ యువజన సంఘం నాయకులు కుర్మ సత్యనారాయణగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పొన్నం లస్మాగౌడ్, మల్లేషం గౌడ్, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

● **అధికారికంగా నిర్వహించాలి..**

మందమర్రి : సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ గౌడ యోజన సంఘం అధ్యక్షుడు అరవింద్ గౌడ్ , జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని అమరవీరుల స్థూపం వద్ద పాపన్న గౌడ్ మహారాజ్ 367 జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ్‌ల అభివృద్ధికి పాపన్న ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శరత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఏఐటీయూసీ సర్వసభ్య సమావేశం

జైపూర్ : సింగరేణి సంస్థలో పని చేస్తున్న జేఎంఈటీ, బదిలీ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆదివారం సీసీసీ కార్నర్ కామ్రెడ్ నర్సయ్య భవన్‌లో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా పేర్కొన్నారు. ఇందారం 1ఏ గని ఆవరణలో శుక్రవారం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ జేఎంఈటీల శిక్షణ కాలం 5 సంవత్సరాల నుంచి 2 సంవత్సరాలకు కుదించడం, సీ గ్రేడ్ నుంచి బీ గ్రేడ్ ఇవ్వాలని, ఏఐటీయూసీ కోరుకుంటోందని పేర్కొన్నారు. అదేవిధంగా 90 మాస్టర్ల నుండి 240 మాస్టర్లు నిండిన బదిలీ వర్కర్లను పర్మనెంట్ చేయాలని, ఉన్నత విద్యకై నో అబ్జెక్షన్ ఇవ్వాలని, బదిలీవర్కర్లతో ఫిల్లింగ్ పనులు చేయించకూడదనే డిమాం డ్‌తో నర్సయ్య భవన్‌లో సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియాకు చెందిన మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి రాజేశ్వర్‌రావు, శ్రీరాంపూర్ ఏరియా ట్రేడ్‌మెన్ ఇన్‌చార్జి వేణుమాధవ్, మైనింగ్ స్టాఫ్ బ్రాంచ్ కార్యదర్శి వేముల సారేందర్, గొర్రె నర్సయ్య, శాంతయ్య, చక్రపాణి, నారాయణ, కుమారస్వామి, ఇక్బాల్ హుసేన్, సదానందం, మురళీ, మధూకర్, వెంకటేష్, రాములు, లచ్చయ్య పాల్గొన్నారు.



ఐకే1ఏ గనిలో కార్మికులతో మాట్లాడుతున్ననాయకులు

నీటిని సద్వినియోగం చేసుకోవాలి

● **ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ విద్యాసాగర్**



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ

జైపూర్: నీరు వృథా కాకుండా అవసరం మేరకు వినియోగించుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ విద్యాసాగర్ సూచించారు. మండల పరిధి కుందారం గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీవాసులతో మాట్లాడుతూ నిత్యావసరాలకు అనుగుణంగా నీటిని వినియోగించడం ద్వార నీరు వృథా కాకుండా ఉంటుందని పేర్కొన్నారు. పంపింగ్ సిస్టమ్ ద్వార పంపిణీ చేస్తున్న నీరు అవసరాలకు మాత్రమే వినియోగించాలని నీరు ఎక్కడ కూడా వృథా కాకుండా చూసుకోవల్సిన అవసరముందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈతో పాటు సర్పంచ్ తుమ్మనపల్లి విజయలక్ష్మీ, రామారావు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు సామగ్రి అందజేత

రామకృష్ణాపూర్: పట్టణంలోని బాలుర పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మంచిర్యాల ఓం స్టీల్ యాజమాన్యం విద్యా సామగ్రిని అందజేశారు. టాటా స్టీల్ వారి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఓం స్టీల్ యాజమాని మహేష్ రెనూవా అన్నారు. నిరుపేద విద్యార్థులకు చేయుతనివ్వేందుకు ఓం స్టీల్ యాజమాన్యం ఎల్లప్పుడు ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయులు నరేందర్, దామోదర్ రెడ్డి, రాపర్తి లక్ష్మీనారాయణ, రాజయ్య, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం



నీటి ట్యాంకు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లి లయన్స్‌క్లబ్ చేపడుతున్న ప్రజాసేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పోశమ్మ చెరువు వద్ద నిర్మించనున్న ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులను, చేతి పంపు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రాజలింగు, కార్యదర్శి రాజన్న, ఆధ్వర్యంలో అనేక ప్రజా సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అన్నారు. ప్రజా సేవలో లయన్స్‌క్లబ్ ఉత్తమంగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి, కటుకూరి సత్యనారాయణ, కార్యధర్శులు ఆర్ తిరుపతిరెడ్డి, ప్రభాకర్, ఏ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాతో తట్టు, పొంగు వ్యాధుల నివారణ

కాసిపేట : ఎంఆర్ టీకాతో తట్టు, పొంగు వ్యాధులను నివారించవచ్చని జడ్పీటీసీ రౌతు సత్తయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విస్‌డమ్ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్‌టీకాను వేయించారు. ఈకార్యక్రమానికి అతిథిగా హాజరైన జడ్పీటీసీ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు ఎంఆర్‌టీకా వేయించాలి. లేదంటే తట్టు, పొంగు వ్యాధుల భారిన పడి ప్రమాదాలు వచ్చే అవకాశం ఉందన్నారు.

అలాగే వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు క్షేత్రస్థాయిలో ప ర్యవేక్షించి విద్యార్థులను గుర్తించి టీకాలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రవికుమార్, ఏఎన్‌ఎం సంధ్యారాణి, ఆశా కార్యకర్త సుశీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు ఎన్ఐఓస్ పరీక్ష



ఎన్ఐఓస్ పరీక్ష పోస్టర్లను విడుదల చేస్తున్న అధికారులు

కాసిపేట : ఆదివారం జాతీయ సార్వత్రిక విద్య పరీక్షలు ఉంటాయని సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్ఐఓఎస్ పరీక్ష విధానంపై గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 2,570 మంది 15వ విడతలో పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. దీని కోసం 10పంచాయతీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సాక్షర భారత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరీక్షలకు అందరు హాజరు కావాలని ఆయన సూచించారు. నిరక్షరాస్యులు లేని సమాజాన్ని నిర్మించేందుకే సాక్షరభారత్ పని చేస్తుందన్నారు. ఇప్పటి వరకు 14 విడతల్లో పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదవడం, రాయడం నేర్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి నారాయణ, సాక్షర భారత్ కార్యకర్తలు, గ్రామీణ కోఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.

'సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి'



సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్‌కు నివాళులర్పిస్తున్న గౌడ కులస్థులు

నెన్నెల: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధన కోసం గౌడన్నలు కృషి చేయాలని తెలంగాణ గౌడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు గడ్డం సాంబమూర్తిగౌడ్ పిలుపినిచ్చారు. గౌడసంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శు క్రవారం సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా ని ర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంబమూర్తిగౌడ్ మాట్లాడారు. దళిత, బహుజనులు ఏకమై పోరాడితే రా జ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన పో రాట యోధుడు పాపన్నగౌడ్ అని కొనియాడారు. గోల్కొండ రాజధానిగా పాపన్న సాగించిన పరిపాలనలో సా మాన్యులు, బహుజనుల సంప్రదాయాలకు పెద్దపీట వే శాడన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక గీతకార్మికులకు చేయూత కరువయిందన్నారు. గీతకార్మికుల హక్కుల కోసం పార్టీలకు అతీతంగా పోరాడలన్నారు. కా ర్య క్రమంలో పోరాట సమితి జిల్లా కార్యదర్శి పి. మ ల్లాగౌడ్, యువజన ప్రదాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గడ్డం స్వామిగౌడ్, పూదరి సత్యనారాయణగౌడ్, రంగు రామాగౌడ్, గడ్డం చంద్రమౌళిగౌడ్ పాల్గొన్నారు.

'పీజీ కళాశాల ఏర్పాటుకు ఉద్యమం'



సమావేశంలో మాట్లాడుతున్న గంధం రమేష్

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లి పట్టణంలో ప్రభు త్వం పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గంధం రమేష్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇక్కడ పీజీ కళాశాల లేకపోవడంతో పేద విద్యార్థులు ఉన్నత విద్యను మధ్యలోనే నిలిపివేస్తున్నారని పేర్కొన్నారు. బెల్లంపల్లి పట్టణం 12 మండలాలకు అందుబాటులో తగు రవాణా సౌకర్యాలు కలిగి ఉన్నాయని తెలిపారు. పీజీ కళాశాల విషయమై బీజేపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి ముఖ్యమంత్రికి నివేదించనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా బెల్లంపల్లిలోని డిగ్రీ కళాశాలకు యూజీసీ నిదులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకుం టే పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ స్వచ్ఛభారత్ జిల్లా చైర్మన్ గోవర్ధన్, బీజేపీ జిల్లా కార్యదర్శి దూది ప్రకాష్, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్, రాజ్‌కుమార్, ప్రబాకర్ పాల్గొన్నారు.

జీఎస్‌టీ సర్వీస్ సెంటర్ ప్రారంభం

బెల్లంపల్లి టౌన్: పట్టణంలోని బజార్ ఏరియాలో జీఎస్‌టీ పన్ను చెల్లింపు వ్యాపారుల సౌకర్యార్థం రామాలయం కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన జీఎస్‌టీ సర్వీస్ సెంటర్‌ను మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి శు క్రవారం ప్రారంభించారు. అవకాశాన్ని వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సాయి కృప సర్వీస్ సెంటర్ నిర్వాహకుడు వేణు, వ్యాపారుల సంఘం ప్రతినిధులు శ్రీనివాస్, లక్ష్మణ్, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కాసిపేట: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో వివిధ తరగతుల్లో మిగిలిపోయిన సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నాగమల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. హైస్కూల్ స్థాయిలో 8,9, తరగతులతో పాటు కాలేజీలో అడ్మిషన్ పొందగోరె వారు ఈ నెల 23లోగా స్థానిక ఆ దర్శ పాఠశాలలో ధరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

వెయిటింగ్ హాల్‌ను ప్రారంభించిన లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్



మాట్లాడుతున్న ప్రమోద్‌కుమార్‌రెడ్డి

బెల్లంపల్లి టౌన్ : పట్టణంలోని మున్సిఫ్‌స్టేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది సౌకర్యార్థ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వె యిటింగ్ హాల్‌ను శుక్రవారం లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన పలుసేవా కార్యక్రమాలను పరిశీలించినట్లు తెలిపారు. నిత్యం కోర్టులో బిజీగా గడిపే న్యాయవాదులకు, పోలీసులకు ఎలాంటి హాల్స్ లేవని వారి సౌకర్యార్థం వెయిటింగ్ హాల్స్ నిర్మించిన లయన్స్‌క్లబ్ ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డీకొండ రాజలింగు, కార్యధర్శి రాజన్న, జోన్ చైర్మన్ కటుకూరి సత్యనారాయణ, జిల్లా చైర్మన్ నారా యణరెడ్డి, కంటి ఆసుపత్రి కార్యదర్శి ఆర్ తిరుపతిరెడ్డి, బెల్లంపల్లి బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గోపి కిషన్ సింగ్ ఠాకుర్, శ్రీనివాస్, న్యాయవాదులు మనోహర్, శివప్రసాద్, రవికుమార్, ఎంఎల్ రాము, మనోహర్, తదితరులు ఉన్నారు.

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

రామకృష్ణాపూర్: మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామకృష్ణాపూర్ సీఎస్‌పీ ఎస్ఈ సురేష్ అన్నారు. శుక్రవారం సీఎస్‌పీ పరిసరాలను శుభ్రం చేసేందుకు చేపట్టిన స్వచ్ఛ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. మొక్కుబడిగా చేయడం కంటే బాధ్యతగా పనిచేసినప్పుడే మనం చేసే పనిలో పురోగతి కనిపిస్తోందని ఆయన అన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇప్పటికే సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ్ భారత్ హరితహారం కార్యక్రమాలు చేపట్టామని, కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం యోగాతో పాటు, గనులపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఆరోగ్యాన్ని రక్షించేందుకు కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. ఉత్పత్తి లక్ష్యాలతో పాటు కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం ఎంతో కృషి చేస్తోందని తెలిపారు. సీఎస్‌పీ ఆవరణలో రెండు గంటల పాటు పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో సీఎస్‌పీ పిట్ కార్యదర్శి జె. శ్రీనివాస్, సూపర్ వైజర్‌లు శివరామకృష్ణ, రమణారావు, గంగాధర్, రాపోలు శ్రీనివాస్, నిమ్మతి సంపత్, కార్మికులు స్వామి, జాడి లలిత, మధునమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

హలో...హలో..

నెన్నెల మండల అధికారుల ఫోన్ నంబర్లు..

తహసీల్దార్	9491053557
ఎంపీడీఓ	9492541660
మండల విద్యాధికారి	9492968793
ఎస్సై	9440795032
మండల వ్యవసాయ అధికారి	8886612886
ఫారెస్ట్‌రేంజ్ అధికారి	9440810398
మెడికల్ ఆఫీసర్	9908232535
ఐకేపీ ఏపీఎం	9177202636
ఈజీఎస్ ఏపీవో	8096604092
పంచాయత్‌రాజ్‌ఏఈ	9440731694
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	967652779
పశువైద్యాధికారి	9703531852
పశువైద్యాధికారి	9703531852
విద్యుత్ ఏఈ	8333923868

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1,8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

● దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి ● ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రేంగాంధీ

మంచిర్యాల క్రైం : ప్రభుత్వం ఆర్యవైశ్యుల కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను వెయ్యి కోట్లతో ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పడాలని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రేంగాంధీ అన్నారు. శుక్రవారం ఐబీ చౌరస్తా వద్ద ఆర్యవైశ్యుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఒక్క రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి ఆధ్వర్యంలో ముందుగా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఐబీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరంలో ఆయన మాట్లాడుతూ దామాషా ప్రకారం ఆర్యవైశ్యులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడిచినప్పటికీ ఆర్యవైశ్యులు నిరుపేదలుగానే ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తమ వంతు కృషి చేశామని. సీఎం కేసీఆర్ అన్ని కులాలను ఆదరించిన విధంగా తమను కూడా ఆదరించాలన్నారు. ఆర్యవైశ్యుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చకినారపు అనిల్‌కుమార్, నాయకులు పూర్ణచందర్, నవీన్‌కుమార్, రాఘవేంద్ర, జిల్లా నాయకులు కిరణ్‌కుమార్, సంతోష్, లచ్చన్న, గోగుల నగేష్, తదితరులు పాల్గొన్నారు.



నిరాహార దీక్షల్లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

'నేటి నుంచి ఏబీవీపీ కార్యకర్తల సమావేశం'



మాట్లాడుతున్న ఏబీవీపీ రాష్ట్ర నాయకులు

బెల్లంపల్లి టౌన్: శని, ఆదివారాల్లో బెల్లంపల్లి పట్టణంలోని మహేశ్వరి భవన్‌లో పాత జిల్లా స్థాయి ఏబీవీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమాల్‌కుర్ నిరంజన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏబీవీపీని పటిష్ట పరిచేందుకు బెల్లంపల్లిలో ఏబీవీపీ నాలుగు జిల్లాల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో విద్యారంగ సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి, ఏబీవీపీ చేపట్టే పోరాటం, తదితర విషయాలపై చర్చించి పోరాట కార్యక్రమం రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు కృష్ణదేవ రాయులు, రాష్ట్ర కమిటీ సభ్యుడు నాయిని మురళి శ్రావణ్, రాష్ట్ర కమిటీ నాయకుడు రంజిత్‌కుమార్, బెల్లంపల్లి ప్రాంత నాయకులు మండెన హిమవంతు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ సేవలు అభినందనీయం

ఆసిఫాబాద్‌రూరల్: కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ సాజిద్ సేవలు అభినందనీయమని టీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ మహమూద్ అన్నారు. వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ సాజిద్ నిర్మల్ జిల్లాకు బదిలీపై వెళ్తుండడంతో శుక్రవారం స్థానిక మైనార్టీ జిల్లా కార్యాలయంలో ఆయనను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించడంలో సాజిద్ ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ టౌన్ అధ్యక్షుడు అహ్మద బిన్‌అబ్దుల్లా, కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు తారీఖ్, టీఆర్‌ఎస్ నాయకులు అన్సార్, నిసార్, అఫ్జర్, జాకీర్, అలీ, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

బెల్లంపల్లి టౌన్: జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియా ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు, సెంటిమేరీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మరో విద్యార్థి ఎంపికయ్యారు. శుక్రవారం పట్టణంలోని బజార్ ఏరియా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ భారతి మాట్లాడుతూ జాతీయ పోటీలకు దాసరి సంహిత (7వ), ప్రశాంత్‌రాజు (9వ), గుండారపు రిత్విక్ (6వ), సాయి యశ్వంత్ (8వ), అజయ్ 10వ తరగతి, పట్టణంలోని సెంటిమేరి ఉన్నత పాఠశాలకు చెందిన 3వ తరగతి విద్యార్థిని సాయిప్రసన్న ఎంపికైనట్లు ఆమె వివరించారు. సెప్టెంబర్ 6నుంచి 10వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్‌లోని రాయిపూర్‌లో జరిగే అండర్ -15 జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో వీరు పాల్గొంటారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ రాజుమహ్మద్, కోచ్ మల్లేశ్ జితేందర్, పాల్గొన్నారు.


కిక్‌బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

● గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంథల్ రాథోడ్


సమావేశంలో మాట్లాడుతున్న ఇంథల్ రాథోడ్

దండేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం యువత, ప్రజలకు ఇస్తున్న హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంథల్ రాథోడ్ అన్నారు. దండేపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గత మూడేళ్లలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పడం తప్ప వాటిని అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించి , దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచిన తర్వాత బ్యాక్‌లాక్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు గారడి మాటలతో నిరుద్యోగులను మోసం చేస్తూ చీటికిమాటికి నోటిఫికేషన్ ఇస్తున్నారని అన్నారు. దీంతో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా టీఆర్‌ఎస్ ప్రభుత్వం స్పందించి ఇటీవల 80వేల ఉద్యోగాల నోటిఫికేషన్‌ను ఇచ్చిన హామీని ఈ ఏడాదిలోనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య కవిందర్‌నాయక్, జిల్లా నాయకులు మాలవత్ అశోక్‌నాయక్, భూక్యా సతీష్‌నాయక్, రాకేష్, తిరుపతి, శ్రీనివాస్‌నాయక్ ఉన్నారు.

'బదిలీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి'

గోదావరిఖని: సింగరేణిలో యాక్టింగ్ చేస్తున్న 5వేల మంది బదిలీ వర్కర్లకు వెంటనే పదోన్నతులు కల్పించాలని హెచ్ఎంఎస్ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడారు. అర్హత ఉండి యాక్టింగ్ చేస్తున్న బదిలీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వకుండా యాజమాన్యం కుట్ర చేస్తుందని సత్తయ్య ఆరోపించారు. సమావేశంలో నాయకులు కే శ్రీనివాస్, జె రాజయ్య, జీ వెంకటస్వామి, ఎస్ రాజయ్య, స్వామి, దుర్గా ప్రసాద్, గట్టు రాములు, ఎస్కే చాంద్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంపు

● కనీస వేతనాలు చెల్లించేందుకు సర్క్యులర్ జారీ ● 2017 జనవరి 19 నుంచి అమలు

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళనకు దిగి వచ్చి ఎట్టకేలకు వేతనాల పెంపునకు అంగీకరించింది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ, చీఫ్ లేబర్ కమిషనర్, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఆదేశం మేరకు ఈ సంవత్సరం జనవరి 19 నుంచి అమలు చేయడానికి అంగీకరించింది. ఈ మేరకు సర్క్యులర్ కూడా జారీ చేసింది.


డిప్యూటీ సీఎల్‌సీ కార్యాలయంలో ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు (ఫైల్)

ఏప్రిల్ 1, 2017 నుంచి కేంద్ర కార్మిక శాఖ రూ.359 ప్రతి రోజు కాంట్రాక్టు కార్మికులకు వేతనం ఇవ్వాలని జీవో జారీ చేసింది. దీని ప్రకారం సింగరేణిలో పనిచేస్తున్న వారికి చెల్లిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు రూ. 311 ఇస్తున్నారు. ఈ నెల 14న హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎల్‌సీ నేతృత్వంలో సింగరేణి అధికారులు, యూనియన్ ప్రతినిధులతో ఎన్నికలపై సమావేశం జరుగుతున్న సందర్భంగా కాంట్రాక్టు కార్మికులు ఆందోళన చేపట్టారు. వేతనాల పెంపుపై ఈ నెల 31 వరకు సమయం ఇవ్వాలని సింగరేణి డైరెక్టర్ పర్సనల్ జే పవిత్రన్‌కుమార్ కోరిక మేరకు ఆందోళన ముగిసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను కాంట్రాక్టు కార్మికులకు అమలు చేస్తూ సర్క్యులర్‌ను సింగరేణి జారీ చేసింది. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుపై తమ పోరాటాలు విజయవంతమయ్యాయని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు, బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి పులి రాజిరెడ్డిలు పేర్కొన్నారు.

సింగరేణిలో హౌజ్ కీపింగ్ పనులు, బిల్డింగ్ డిపార్ట్‌మెంట్ పనులు చేస్తున్న 12 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఈ వేతనాలు అమలవుతాయి. దీని వల్ల ఒక్కొక్కరికి రూ.7 వేల వరకు బకాయిలు కూడా చెల్లిస్తారని బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి పులి రాజిరెడ్డి తెలిపారు. ఆగస్టు వేతనాలతో కలిపి సెప్టెంబర్ 1న వీటిని చెల్లించడం ప్రారంభిస్తారు. అమలు మాత్రం ఈ సంవత్సరం జనవరి 19 నుంచి చేస్తారు. అందువల్ల పెరిగిన వేతనాల బకాయిలు కాంట్రాక్టు కార్మికులకు లభిస్తాయి.

'కళ్యాణిఖని ఓపెన్‌కాస్టును రద్దు చేయాలి'

మందమర్రి: కళ్యాణిఖని ఓపెన్‌కాస్టును ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ప్రజాఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెంచు రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణిఖని ఓపెన్‌కాస్టుకు వ్యతిరేకంగా ఎర్రగుంటపల్లిలో దీక్షలు చేపడుతున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో టీఆర్ఎస్ నాయకులు ఓపెన్‌కాస్టులు రద్దుచేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నాటి సీమాంధ్ర పాలకుల విధానాలనే నేడు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తోందని ఆరోపించారు. ఒకవైపు పర్యావరణ వేత్తలు, కార్మిక సంఘాలు ఓపెన్‌కాస్టులు నిలిపివేయాలని చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్పొరేట్ పెట్టుబడిదారులకు పాలకులు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో సామాన్యులు జీవించలేని పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. ఓపెన్‌కాస్టుతో జీవనోపాధిపూర్తిగా దెబ్బతిని పంట భూములు పనికిరాకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన విధానాలను మార్చుకొని ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. లేకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు కూడా దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఓపెన్‌కాస్టు వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు బుచ్చన్న, జైపాల్, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉత్పత్తి సాధనలో అందరూ భాగస్వాములు కావాలి'


ఉత్తమ కార్మికుడికి బహుమతి అందజేస్తున్న జీఎం సుభాని

శ్రీరాంపూర్: ఉత్పత్తి సాధనలో అందరూ భాగస్వాములై సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని శ్రీరాంపూర్ జీఎం సుభాని పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్‌లోని ఓసీపీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ కార్మికులకు బహుమతులు, 20మంది ఉద్యోగులకు ఎస్ఎల్‌పీ ప్రమోషన్ పత్రాలు అందజేసి మాట్లాడారు. ఉద్యోగుల శ్రమ ఫలితంగానే సంస్థ అభివృద్ధి చెందిందన్నారు. యాజమాన్యం ఉద్యోగుల శ్రమను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు, ప్రమోషన్లు అందించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అనంతరం సింగరేణి ఉద్యోగుల పిల్లలకు అందించే మెరిట్ స్కాలర్‌షిప్‌ను 2015లో ఎంసెట్‌లో 363వ ర్యాంకు సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో సీటు సాధించిన ఎస్.గిరీష్‌సాయి తండ్రి శ్యామ్‌సుందర్‌రావుకు రూ.10వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఎస్ఓటుజీఎం సత్యనారాయణ, ఓసీ ప్రాజెక్టు అధికారి కవీంద్ర, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్, టీబీజీకేఎస్ నాయకులు మల్లారెడ్డి, సత్యనారాయణరెడ్డి, మేనేజర్ కేవీరెడ్డి పాల్గొన్నారు.

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

శ్రీరాంపూర్: మన చుట్టు ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని శ్రీరాంపూర్ జీఎం సుభాని పేర్కొన్నారు. శుక్రవారం స్వచ్ఛపక్వాడ కార్యక్రమంలో భాగంగా శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం చుట్టు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ పనిచేసే స్థలాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడి మానసికోల్లాసాన్ని ఇస్తాయన్నారు. అలాగే ఆర్కె-7గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గని మేనేజర్ జాఫర్ ఆధ్వర్యంలో పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఎస్ఓటుజీఎం సత్యనారాయణ, ఓసీ ప్రాజెక్టు అధికారి కవీంద్ర, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్, డీవైజీఎం సివిల్ శ్రీనివాసరావు, ఐఈడీ ఫణి, పర్యావరణాధికారి వైకుంఠం పాల్గొన్నారు.

'స్వచ్ఛపక్వాడతో సత్ఫలితాలు'

మందమర్రి: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని శుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని మందమర్రి ఏరియాజీఎం రాఘవులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సింగరేణి ఎస్అండ్‌పీసీ కార్యాలయంలో స్వచ్ఛపక్వాడ కార్యక్రమంలో భాగంగా పిచ్చిమొక్కలు చెత్తచెదారాన్ని తొలగించారు. కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం వెంకటేశ్వర్లు, కేకేఓసీ ప్రాజెక్టు ఆఫీసర్‌రామ్మూర్తి, డివైజీఎం పర్సనల్ గోవిందరాజు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాణ్యమైన పనిముట్లను తెప్పించాలని వినతి


ఆర్జీ-1జీఎం విజయపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

గోదావరిఖని: సింగరేణి ఆర్జీ-1లో ఉన్న అండర్‌గ్రౌండ్ గనులు, ఓపెన్‌కాస్టు, డిపార్ట్‌మెంట్‌లకు నాణ్యత కలిగిన పనిముట్లను తెప్పించాలని టీబీజీకేఎస్ యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో జీఎం విజయపాల్‌రెడ్డిని టీబీజీకేఎస్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. అండర్‌గ్రౌండ్ గనులు, ఓపెన్‌కాస్టులు, డిపార్ట్‌మెంట్‌ల్లో వాడుతున్న పనిముట్లు నాణ్యత లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సపోర్ట్‌మెన్, కోల్ కట్టర్స్ వాడుతున్నటువంటి డ్రిల్ రాడ్లు, డ్రిల్ బిట్లు నాసిరకం వాడుతున్నారని, వాటిని రీకండీషన్ చేస్తూ మళ్లీ వాడాలని కార్మికులకు ఇస్తున్నందున ఆరాడ్స్, బిట్లు విరిగిపోవడం జరుగుతుందని తెలిపారు. ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ వాహనాలకు ఆపరేటర్లు కూర్చుండే సీట్లుపాడైపోయాయని, వాటిని మార్చాలని, ఆయిల్ లీకేజీ అవుతున్నాయని, భూగర్భ గనుల్లో ఉన్న పంపులు, వాటికి సంబంధించిన స్పేర్ వాచర్స్, నట్లు, బోలోల్ట్స్, బేరింగ్స్ వాటికి సంబంధించి మెటీరియల్స్ అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. అలాగే గంగానగర్ బ్రిడ్జి నుంచి వన్ ఇంక్లైన్, 11ఇంక్లైన్ టర్నింగ్ వరకు వీధి లైట్లు వెలగడం లేదని, వాటిని మరమ్మతు చేయాలని, కార్మికకాలనీలకు గోదావరినీళ్లను సరఫరా చేయాలని, తదితర పది డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంచాల తిరుపతి, గండ్ర దామోదర్ రావు, ఏలేశ్వరం సత్యనారాయణ, బేబి శ్రీనివాస్, నాయిని శంకర్, దాసరి నారాయణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఇరుగు.. పొరుగు..

'వెంకట్రావ్‌ను విమర్శించే నైతిక హక్కు లేదు'

భూపాలపల్లిటౌన్: టీబీజీకేఎస్ నేత వెంకట్రావ్‌ను విమర్శించే నైతికహక్కు ఐఎన్‌టీయూసీ నాయకుడు పసునూటి రాజేందర్‌కు లేదని ఆ సంఘం బ్రాంచి ఉపాధ్యక్షుడు బడితెల సమ్మయ్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాటాడారు. గతంలో ఐఎన్‌టీయూసీలో పనిచేసిన వెంకట్రావు ఆ సంఘం గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు కార్మికుల కోసం ఎంతో పనిచేశారని అన్నారు. అలాగే వారసత్వ ఉద్యోగాలు పోగొట్టింది ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడేనని గుర్తుచేశారు. ఆరోపణలు చేసేముందు ఆలోచించి చేయాలన్నారు. లేకపోతే కార్మికులు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాల కోసమే టీబీజీకేఎస్‌లోకి వచ్చారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు కొక్కుల తిరుపతి, ఓదెలు పాల్గొన్నారు.

పదో వేజ్‌బోర్డుపై ఎడతెగని చర్చలు

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: బొగ్గు గని కార్మికుల పదో వేతన ఒప్పందంపై జేబీసీసీఐ-10 చర్చలు శుక్రవారం ఎడతెగకుండా సాగాయి. 2016 జూలై 1 నుంచి అమలు పదో వేజ్‌బోర్డు అమలు కావాల్సి ఉంది. శనివారం ఉదయం వరకు చర్చలు కొనసాగే అవకాశం ఉంది. గత వేజ్‌బోర్డు కంటే ఎక్కువగా వేతనాలు పెంచాలని యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి. యాజమాన్యం 15శాతం మాత్రమే అంటే కనీస ప్రయోజనం రూ.3,674 ఉంటుంది.

యూనియన్లు మాత్రం 25 శాతంకు పైగానే అంటే రూ.6124 ఉండాలని అంటున్నారు. అలాగే గతంలో 4శాతం బేసిక్ మీద ప్రత్యేక అలవెన్స్ ఇచ్చారు. దానిని ఇప్పుడు మైనస్ చేసి ఇస్తామంటున్నారు. అయితే కార్మిక సంఘాలు ఆ నాలుగు శాతంను మైనస్ చేయకుండా, చేస్తే 29 శాతం జీతాలను పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి.మొత్తానికి శనివారం ఉదయం వరకు చర్చలు పూర్తి చేసి ఒప్పందం చేసుకోవాలని యాజమాన్యాలు భావిస్తున్నట్లు సమాచారం.

9వ వేతన ఒప్పందంలో కనీస ప్రయోజనం రూ. 3,513

2016 జూన్ 30తో ముగిసిన 9వ బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందంలో కనీస ప్రయోజనం కార్మికులకు రూ.3,513 జరిగిన దాఖలాలున్నాయి. అదే 8వ వేతన ఒప్పందంలో రూ.1,808 ప్రయోజనం జరిగింది. మొత్తానికి పదో వేతన ఒప్పందంలో 15 శాతం వేతనాలు పెరిగితే 3,674 రూపాయలు, 16 శాతం అయితే రూ.3919, అదే 17 శాతం అయితే 4164 రూపాయలు 18 శాతానికి 4409 రూపాయలు పెరగనున్నాయి. 19 శాతం పెరిగితే 4654 రూపాయలు, 20 శాతానికి రూ. 4899 రూపాయలు, 25 శాతం అయితే రూ.6124 ప్రయోజనం ఉంటుంది. అయితే పెంచే దాని నుంచి 4 శాతం గతంలో ఇచ్చిన అధనపు అలవెన్సును బేసిక్ మీద మైనస్ చేస్తామని యాజమాన్యాలు అంటున్నాయి. దీన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. 29 శాతం ఇచ్చి అందులో కోత 4 శాతం విధించుకుంటే అప్పుడు కనీస ప్రయోజనం 25 శాతంగా రూ.6124 ఉండిపోతుందని సంఘాలు పేర్కొంటున్నాయి. కోల్ ఇండియా సీఎండీ సుతీర్థ బట్టాచార్యతో పాటు సింగరేణి డైరెక్టర్ పర్సనల్ జే పవిత్రన్‌కుమార్, జీఎం పర్సనల్ ఆనంద్‌రావు, ఏఐటీయూసీ నుంచి వాసిరెడ్డి సీతారామయ్య, సీఐటీయూ నుంచి మంద నర్సింహారావు, హెచ్ఎంఎస్ నుంచి రియాజ్‌అహ్మద్, బీఎంఎస్ నుంచి లట్టి జగన్మోహన్‌లు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. దేశ వ్యాప్తంగా 30 మందికి పైగా కార్మిక నాయకులు, అధికారులు ఆయా సబ్సిడరీల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొంటున్నారు.



వర్షంలోనే నాట్లు వేస్తున్న మహిళలు

వర్షంలోనూ వ్యవసాయ పనులు..

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: రెండు, మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా మారారు. జూన్ 1 నుంచి ఆగస్టు 18 వరకు కూడా సాధారణం కంటే 40 శాతం లోటు వర్షపాతం నమోదైంది. కానీ తాజాగా కురుస్తున్న వర్షాలతో దండేపల్లి, మంచిర్యాల తదితర మండలాల్లో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. శుక్రవారం పలు చోట్ల నారుపీకుతూ, నాటేస్తూ కనిపించారు. పత్తి పరిస్థితి ఆశాజనకంగానే ఉన్నా వరి 50 శాతం లక్ష్యం చేరుకోవడం అనుమానమేనని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

'ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి'

మంచిర్యాల క్రైం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం జాడి దేవరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపన్నులను మరింత సంపన్నులుగా చేసేలా సహజవనరులను అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు అప్పిస్తున్నాయని విమర్శించారు. దేశంలో ఓ వైపు కుబేరులు పెరిగిపోతుంటే, మరోవైపు పేదలు పన్నుల భారంతో చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీఎస్‌టీ అమలు వల్ల చిన్న తరహా, టెక్స్‌టైల్స్, గ్రానైట్ పరిశ్రమలు సంక్షోభంలో కూరుకుపోయే ప్రభావం ఉందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్‌కుమార్, సాజిత్, శ్రీకాంత్, మల్లన్న పాల్గొన్నారు.

నేడు గూడెంలో శనిత్రయోదశి పూజలు

దండేపల్లి: ఈ నెల19న శని త్రయోదశి సందర్భంగా దండేపల్లి మండలం గూడెం గోదావరి తీరంలోని శనేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం స్వామి వారికి తైలాభిషేకం, హోమయజ్ఞం, నవగ్రహ పూజలతో పాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు భానుతేజస్వామి తెలిపారు.

ఎస్‌అండ్‌పీసీ నూతన కమిటీ ఎన్నిక

శ్రీరాంపూర్: ఎస్‌అండ్‌పీసీ నూతన కమిటీని శుక్రవారం హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేశ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ సింగరేణిలో పని చేస్తున్న ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి హెచ్‌ఎంఎస్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. సెంట్రల్ కమిటీ సభ్యునిగా కల్లపెల్లి శంకర్, రీజనల్ కమిటీ సభ్యునిగా మేసు ఆంజనేయులు, ముఖ్య సలహాదారుగా సీహెచ్ మల్లారెడ్డి, ఫిట్ కార్యదర్శిగా బట్టు భూమయ్య, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శిగా గులామ్మైనోద్దీన్, చీఫ్ ఆర్గనైజర్‌గా సల్లా రమేశ్, సహాయ కార్యదర్శులుగా తోట సతీష్, కుంటాల శ్రీనివాస్, భీమిని చంద్రయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రాంశెట్టి సతీష్, మంగళ శ్రీనివాస్, వాసాల సంపత్‌కుమార్, సీహెచ్ బాపు, శెర్ల కుమార్, పాదం రవి, గుంట రాజయ్య, లక్ష్మారెడ్డి, షిప్టు కార్యదర్శులుగా పూదరి సాంబయ్య, పూదరి తిరుపతి, ట్రెజరర్‌గా యుగేందర్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.

'ప్రాణహిత'పై కదలిక

- వన్యప్రాణి సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుకు
- ఎకో వంతెనల నిర్మాణానికి రూ.444 కోట్లు

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)

రాష్ట్రప్రభుత్వ చర్యలతో జిల్లాకు ప్రాణహిత నీళ్లపై ఆశలు చిగురిస్తున్నాయి. రిజర్వు ఫారెస్టులో నిర్మించబోయే కాలువలపై వన్యప్రాణులు సంచరించేందుకు వీలుగా రూ. 444 కోట్లతో ఎకో వంతెనల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈమేరకు కేంద్రానికి నివేదిక పంపగా, త్వరలో అటవీ అనుమతులు వచ్చే అవకాశం కనిపిస్తున్నది. ఇదే జరిగితే ఒకటి రెండు నెలల్లో తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణంతో పాటు పెండింగ్‌లో ఉన్న కాలువల పనులు కూడా ప్రారంభం కానున్నాయి.

● రూ. 444 కోట్లతో ఎకో వంతెనలు

ప్రాణహిత బ్యారేజీ, కాలువల నిర్మాణానికి రూ. 6,465 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. మొత్తం 8,709.5 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, ఇందులో2,840.01 ఎకరాలు రిజర్వ్ ఫారెస్ట్ భూములే కావడం గమనార్హం. అందులోనూ 1,155 ఎకరాలు (622 హెక్టార్లు) టైగర్ జోన్‌లో ఉంది. దీంతో పర్యావరణ, అటవీ అనుమతులు తప్పనిసరి అయ్యాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కాలువలపై ఎకో వంతెనల నిర్మిస్తామని కేంద్రానికి నివేదిక పంపింది. ఆయా చోట్ల కాంక్రీట్ నిర్మాణం కనిపించకుండా వంతెనలపై చెట్లు, పూల మొక్కలు పెంచుతామని ప్రతిపాదనల్లో పేర్కొన్నది. ఇందు కోసం ఏకంగా ప్రాజక్టు నిర్మాణ వ్యయంలో రూ.444 కోట్లు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జాతీయ వన్యప్రాణి బోర్డుకు స్పష్టం చేసింది.

● మారనున్న స్వరూపం..

ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతిలో భాగంగా ప్రస్తుత కుమరంభీం జిల్లా కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నదిపై బ్యారేజీ నిర్మించాలని ముందుగా సంకల్పించారు. 2005లో అప్పటి ప్రభుత్వం వ్యాప్కోస్‌తో సర్వే చేయించింది. ప్రాజెక్టు నిర్మాణానికి 2007లో పాలన అనుమతులు వచ్చాయి. పనులకు అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి 2008 డిసెంబరు 16న శంకుస్థాపన చేశారు. తుమ్మిడిహెట్టి నుంచి 160 టీఎంసీల నీటిని తరలించి తెలంగాణలోని పాత ఆదిలాబాద్ జిల్లాతోపాటు వివిధ జిల్లాల్లో 16.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఇందుకోసం రూ. 38 వేల కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. 28 ప్యాకేజీలుగా విభజించి వివిధ కాంట్రాక్ట్ సంస్థలకు అప్పగించారు. మన జిల్లాలోని ఐదు ప్యాకేజీల కింద 125 కిలోమీటర్ల మేర కాలువల నిర్మాణం కోసం భూసేకరణ పూర్తిచేశారు. ఒకటో ప్యాకేజీలో కౌటాల మండలం రణవెల్లి నుంచి ప్రారంభమైన కాలువ నిర్మాణం బెజ్జూర్ మండలం కర్జెల్లి మీదుగా దహెగాం, వేమనపల్లి, నెన్నెల మండలం మైలారం వరకు చేపట్టాల్సి ఉంది. కొంత దూరం కాలువ పనులు చేశారు. నెన్నెల మండలం మైలారం నుంచి పైప్‌లైన్ నిర్మాణం పనులు ప్రారంభించి అర్ధంతరంగా వదిలేశారు. తాజాగా పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పునః ప్రారంభం కానున్నాయి. తుమ్మిడిహెట్టి నుంచి జైపూర్ మండలం సుందిళ్ల వరకు కాల్వలు నిర్మించనున్నారు. కాగా, ప్రాణహిత-చేవెళ్ల ఎత్తి పోతల పథకం పనులను టీఆర్‌ఎస్ ప్రభుత్వం రెండేళ్ల కింద నిలిపివేసింది. దానిని కేవలం పాత ఆదిలాబాద్ జిల్లాకు పనికివచ్చేలా రీడిజైన్ చేసి, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించింది. ఈమేరకు లైడార్ సర్వే నిర్వహించింది. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీతో కాగజ్‌నగర్, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గాల్లోని 56,500 ఎకరాలకు సాగు నీరందించేందుకు అధికారులు మొదట ప్రణాళికలు రూపొందించారు. అప్పట్లో జిల్లా ప్రజల ఆందోళనలతో ప్రభుత్వం మరో 1.10 లక్షల ఎకరాలకు అంటే మొత్తం 1.66 లక్షల ఎకరాలకు నీరందేలా చూస్తామని హామీ ఇచ్చింది. అనంతరం చోటు చేసుకున్న పరిణామాలతో పనుల పూర్తిగా నిలిచిపోయాయి. తెలంగాణ-మహారాష్ట్ర ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం, తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తు, 103 గేట్లతో నిర్మించనున్నారు. తద్వారా కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరందించనున్నారు.



వేమనపల్లి మండలంలో అర్ధంతరంగా నిలిచిపోయిన కాలువ పనులు

నెత్తు'రోడ్డు'తున్నది!

- ప్రమాదాల నిలయంగా జిల్లాకేంద్రం
- అతివేగం, నిర్లక్ష్యమే కారణం
- ఆరు నెలల్లో 30 మంది దుర్మరణం

మంచిర్యాల క్రైం: జిల్లాకేంద్రం మంచిర్యాలలో రోజురోజుకూ రోడ్డుప్రమాదాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా వాహనదారుల నిర్లక్ష్యం, అతివేగం, మద్యం తాగి నడపడమే ఇందుకు కారణమనే అభిప్రాయాలున్నాయి. మంచిర్యాలను జిల్లా కేంద్రంగా ప్రకటించడంతో నిత్యం వచ్చిపోయేవారి సంఖ్య పెరుగుతున్నది. దీంతో పట్టణంలోని ఐబీ చౌరస్తా, బెల్లంపల్లి చౌరస్తా, చున్నబట్టివాడ, వెంకటేశ్వర థియేటర్ చౌరస్తా, మార్కెట్ ఏరియాలో రద్దీ ఎక్కువగా ఉంటున్నది. పలు కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం, ఉన్నా పనిచేయకపోవడం, పలురోడ్ల వెంట వీధిలైట్లు లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

● ఆరునెలల్లో 30 మంది మృతి..

గడిచిన ఆరు నెలల్లో మంచిర్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఏకంగా 30 మంది మరణించగా, సుమారు 67 మంది క్షతగాత్రులయ్యారు. దీనిని స్థానిక పోలీసులు సీరియస్‌గా తీసుకొని పట్టణంలో పలు యాక్సిడెంట్ పాయింట్లను గుర్తించారు. ఆయా చోట్ల తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులకు నివేదించినా ఇప్పటివరకు స్పందన లేదు. మరోవైపు యువత తాగి నడపడం, మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని భావించిన పోలీసులు, తరుచూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా ఫలితం కనిపించడం లేదు.

● ఇరుకు రోడ్లతో పాట్లు..

మంచిర్యాలను జిల్లాకేంద్రంగా ప్రకటించడంతో రోజురోజుకూ రద్దీ పెరుగుతున్నది. ఆమేరకు వాహనాల సంఖ్య కూడా ఎక్కువైంది. కానీ ఆమేరకు రోడ్లను విస్తరించలేదు. ఇరుకురోడ్లపైనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీనికి తోడు వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు లేవు. రోడ్లపైనే పార్కింగ్ చేయడంతో సమస్య జటిలమవుతున్నది. మార్కెట్ రోడ్, వెంకటేశ్వర థియేటర్ చౌరస్తాలో వాహనాలను ఇష్టారీతిన పార్కింగ్ చేస్తున్నారు. రోడ్ల విస్తరణ చేపడితే తప్ప సమస్య పరిష్కారం సాధ్యం కాదు.

● ట్రాఫిక్ సిబ్బంది కొరత..

పట్టణజనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ సిబ్బంది లేరు. ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉన్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. సరిపడా సిబ్బంది లేకపోవడంతో ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు ఉండడం లేదు. ఇది కూడా ప్రమాదాలకు కారణమవుతున్నది.

● బైపాస్‌లో కానరాని వీధి దీపాలు

మంచిర్యాల పట్టణంలోని బైపాస్‌లో రాత్రి పూట ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు వెళ్తుండగా, వీధిదీపాలు ఏర్పాటు చేయకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. డివైడర్లు కూడా లేకపోవడంతో రాత్రిపూట ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు రోడ్డు కనిపించక ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా బైపాస్‌పై డివైడర్‌తో పాటు వీధిలైట్లు ఏర్పాటు చేయాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

● ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
ట్రాఫిక్ సీఐ అనిల్


పట్టణంలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. యాక్సిండెంట్ పాయింట్లను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించాం. డ్రంక్‌అండ్‌డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్నాం.





ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న డీసీపీ జాన్‌వెస్లీ, వీధిలైట్లు లేని బైపాస్


● అమ్మ ప్రేమ

● 'జీవన' తరంగాలు



● 'సూర్య' దీపం

● ఆ'పాత' మధురం



● 'సంప్రదాయ' శోభ

● 'కూటి' వేట


చెదరని సంతకం

● నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఫొటోలు : శ్రావణ్, రవీందర్, తిరుమలాచారి







ఆకాశాన హరివిల్లు.. పూలపై కురిసిన చిరుజల్లు.. కారుమబ్బుల్లో మెరుపు.. నెమలి పురి విరుపు.. తడి రెక్కలతో లేచే కొంగ.. హఠాత్తుగా తేలే బుడువుంగ.. కొమ్మ చాటున చిలుక.. అప్పుడే లేచిన మొలక.. కోమలాంగి సిగ్గు.. పాపాయి నోటికంటిన ఉగ్గు.. అన్నీ ఈ క్షణమే! ఆపై మాయమే! సాగిపోయే కాలం, తనతోపాటు ఎన్నో అద్భుత దృశ్యాలను నిర్దాక్షిణ్యంగా మోసుకెళ్తుంది. ఆత్మీయులతో గడిపిన క్షణాలను, గుండె బరువెక్కిన సందర్భాలనూ కళ్ల ముందే కరిగించేస్తుంది. కానీ ఒక్క కెమెరా మాత్రమే ఆ దృశ్యాన్ని బంధించేసి, అపు'రూప' కానుకగా మనకు అందజేస్తుంది. ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక కాగా, ఒక్క ఫొటో కోటి భావాలకు ప్రతీక. వేలాది అక్షరాల్లో సైతం వర్ణించలేని భావాన్ని సైతం ఒక్క ఫొటో చెప్పగలదు. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రఫీ చరిత్రతో పాటు 'న్యూస్‌నెట్‌వర్క్' బంధించిన పలు ఫొటోల మాలిక 'ఆంధ్రజ్యోతి' పాఠకుల కోసం..


● అమ్మా బైలెల్లినామే..

ఇదీ ఫొటోగ్రఫీ చరిత్ర..

● ఫొటో అంటే కాంతి. గ్రఫీ అంటే రాత. ఫొటోగ్రఫీ అంటే కాంతితో రాయడం.

● 1820లో ఫ్రెంచి శాస్త్రవేత్త నీస్‌ఫిక్సర్, ఫొటో తీసే పరికరాన్ని కనిపెట్టి, తొలిఫొటో తీసినా ఒడిసిపట్టలేక పోయారు.

● ఫొటోగ్రఫీకి ఆద్యుడిగా భావించే ఫ్రాన్స్ దేశానికి చెందిన ఎల్ జె డాగూరె 1826 నుంచి దృశ్యాన్ని బంధించేందుకు శ్రమించారు.

చివరకు 1839 ఆగస్టు 18న డాగురె సిల్వర్ ఆయోడైడ్ విధానం ద్వారా దృశ్యాన్ని బంధించగలిగారు. ఈ విషయాన్ని ఆగస్టు 19న ప్రకటించడంతో ఆ రోజు నుంచి ప్రపంచ ఫొటోగ్రఫీదినోత్సవంగా జరుపుకుంటున్నారు.

● ఫ్రాన్స్‌లో పురుడుపోసుకున్న ఫొటోగ్రఫీ అదే ఏడాది ఇంగ్లాండ్ చేరింది. అప్పట్లో ఇంగ్లాండ్‌కు వలస రాజ్యంగా ఉన్న భారతదేశానికి సైతం పాశ్చాత్యులు ఫొటోగ్రఫీని పరిచయం చేశారు.

● 1842-80 మధ్యకాలంలో భారతదేశంలో ఫొటోగ్రఫీ వికాసం చెందింది.

● 1850 నుంచి ఫొటోగ్రఫీ శరవేగంగా అభివృద్ధి చెందింది.

● 1850లో ముంబైలో ఆగస్టస్‌జిరోస్సెక్ అనే పాశ్చాత్యుడు 'డాగ్యూరియోటైప్' అనే స్టూడియోను స్థాపించాడు.

● 1855లో ఈస్ట్ ఇండియా కంపెనీ ముంబైలో 'ఎల్ ఫిన్‌స్టోన్ ఇన్‌స్టిట్యూట్' పేరిట ఫొటోగ్రఫీ శిక్షణ సంస్థను ఏర్పాటు చేసింది.

● 1858లో మద్రాస్‌లో మొదటి ఫొటోగ్రఫీ సొసైటీ ఏర్పడింది.

● 1860లో దీన్‌దయాల్ కెన్నడీ టేలర్ హైదరాబాద్‌లో ఫొటోస్టూడియో ప్రారంభించారు.

● 1889లో జార్జి ఈస్ట్‌మన్ కొడాక్ బాక్స్ కెమెరాను కనిపెట్టాడు.

● 1935 నుంచి కలర్ ఫొటోగ్రఫీ ప్రారంభమైంది.

● 1957లో రాష్ట్ర రాజధానిలో రాజా త్రయంబక్ నేతృత్వంలో 'స్టేట్ ఫొటోగ్రఫీ సొసైటీ' ఏర్పడింది. 1972లో ఇది 'స్టేట్ ఫొటోగ్రఫీ అకాడమీ'గా రూపుదాల్చింది.


● ఫొటోగ్రఫీలో 'పద్మశ్రీ' అవార్డు పొందిన ఏకైక వ్యక్తి ఠాకూర్ కాశీనాథ్. ఈయన తెలుగువాడే.

● 1980 నుంచి ఫొటోగ్రఫీలో కంప్యూటర్ యుగం ప్రారంభమైంది.

● సాధారణ ఛాయాచిత్రాలతో పాటు సృజనాత్మక, సామాజిక రుగ్మతలు, సంస్కృతీసంప్రదాయాలు, యుద్ధాలకు నవరసాలకు అద్దం పట్టే దృశ్యాలను బంధించడం మొదలైంది. క్రమంగా పిక్టోరియలిజమ్ ప్రక్రియకు దారితీసింది.

● పిక్టోరియలిజమ్‌లో చేసిన కృషికి 1971లో మొదటిసారి బండి రాజన్‌బాబు రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈయన మన రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాకు చెందిన వ్యక్తి. ఈయన 1983లో ఇంగ్లాండ్ రాయల్ ఫొటోగ్రఫీ నుంచి ఫెలోషిప్ సాధించారు. అదే ఏడాది బెల్జియం నుంచి, 1987లో జెకోస్లోవియా నుంచి ఫెలోషిప్ కైవసం చేసుకున్నారు.

-దండేపల్లి/కాగజ్‌నగర్


ఎల్ జె డాగూరె

ఆయన చిత్రాలు సజీవం!

● ఫొటోగ్రఫీలో రాణిస్తున్న సంపత్‌కుమార్

● పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ● జిల్లాకు పేరుప్రఖ్యాతులు


(ఆంధ్రజ్యోతి, మంచిర్యాల)

జిల్లాకు చెందిన పీ. సంపత్‌కుమార్, ఫొటోగ్రఫీలో అంతర్జాతీయస్థాయిలో రాణిస్తున్నారు. ప్రస్తుతం ఈయన సింగరేణి కాలరీస్ శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలోని ప్రజాసంబంధాల విభాగంలో పనిచేస్తున్నారు. సంపత్‌కుమార్‌కు చిన్నతనం నుంచే ఫొటోగ్రఫీ అంటే మక్కువ. ముఖ్యంగా గిరిజన సంప్రదాయాలు, పండుగలు, ఆచారవ్యవహారాలను తన కెమెరాలో బంధిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అనేక అవార్డులు సొంతం చేసుకున్నారు. సంపత్‌కుమార్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ, భారత్‌లోని భిన్నత్వంలో ఏకత్వాన్ని, శ్రమజీవన సౌందర్యాన్ని తన ఫొటోల ద్వారా కళ్లగడుతున్నారు. 2002నుంచి ఇప్పటివరకు వరుసగా తొమ్మిది వరకు జాతీయ, అంతర్జాతీయ ఫొటోగ్రఫీ అవార్డులు అందుకున్నారు. 2012లో అంతర్జాతీయస్థాయి బయోడైవర్‌సిటీ పోటీల్లో అవార్డు అందుకున్నారు. 182దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సులో సంపత్‌కుమార్ తీసిన చిత్రాలు కనువిందుచేశాయి. 2015లో 'మహిళలు.. పువ్వులు' అనే అంశంపై నిర్వహించిన జాతీయస్థాయి ఫొటోగ్రఫీలో ద్వితీయ బహుమతితో పాటు రూ.75వేల నగదు పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2016లో నిర్వహించిన బయోడైవర్‌సిటీ పోటీల్లోనూ బహుమతి గెలుపొందారు. జులై 2016లో గుజరాత్ రాష్ట్రంలో ఈఎన్‌ఎం నిర్వహించిన 'పర్యావరణం జీవితం' అనే అంశంపై నగదు పురస్కారం అందుకున్నారు.

సంపత్‌కుమార్ తీసిన చిత్రాల్లో కొన్ని..

సంపత్ కుమార్ ➤





● సంపత్‌కుమార్ తీసిన చిత్రాలు






●'వానర' జిందగీ


●'ఆధ్యాత్మిక' జ్యోతి



● 'అనాది' అల్లిక


● 'వేడుకల' వేళ


● జాతరెల్లె పోదామా..


● 'అమాయక' దృక్కులు


● 'కళ' వారధి



● మోడే కానీ జీవనాడే!

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. **'LIMIT' కు సరైన కోడ్?**
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. **'ATTENTION' కు సరైన కోడ్?**
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. **'LOVE' కు సరైన కోడ్?**
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. **'UNIT' కు సరైన కోడ్?**
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. **MOVE కు సరైన కోడ్?**
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. **4, 22, 108, 430, 1288, -----------**
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. **8, 3, 2, 3, 10, -------**
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. **10, 9, 20, 57, 232, ---------**
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. **85, 40, 69, 54, 72, 14, 56, ---------**
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. **13, 18, 31, 49, 80, -------**
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. **కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?**



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. **a - c - cb - ab - cab - ba - ca -**
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. **a - c - bc - acda - da - ca - cd**
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. **UZ, OR, IL, EH, -------**
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. **AAZ, BDX, DIT, HPN, -----------**
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. **క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------**
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. **రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------**
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. **ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. **పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?**
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A,



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. **A కి Z ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. **Q కి K ఏమవుతారు?**
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. **M కి C ఏమవుతారు?**
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. **సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. **ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. **వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?**
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?**


5	9	17
32	63	125
86	171	?

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) K బి) I సి) E డి) B
32. **గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) G బి) D సి) F డి) E
33. **క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) L బి) H సి) D డి) K
34. **గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) C బి) A సి) K డి) J
35. **కేవలం గాయకులను సూచించే అక్షరం?**
ఎ) B బి) D సి) I డి) A
36. **P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?**
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. **A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి**
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F
39. **FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?**
ఎ) H బి) N సి) R డి) F
40. **ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?**
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. **లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?**
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. **పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?**
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. **కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. **ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: **30**
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఏఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **80**
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫిడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్
46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▶..........
2. SGNI ▶..........
3. FTLI ▶..........
4. CPYO ▶..........

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▶..........
2. వేశంమాస ▶..........
3. కాగారారం ▶..........
4. వాదేయంల ▶..........

చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి







స్మైల్ ప్లీజ్



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?


రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.

టీచర్ : !!!!!!!!!!



music sound voice sports
editing reports weather announce

క్రాస్ వర్డ్



జవాబులు

చెప్పగలరా?: ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్: 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్: 1. విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

విజయవంతమైన 2వ వారం



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN GPR MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR 10.20,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
HVK MULTIPLEX 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్కోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00



శ్రీమయూరి

70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15

లక్ష్మీకళా - మూసాపేట్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి

సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ | ఎంక్యూబ్ - అత్తాపూర్

వెంకట్రామా - వరంగల్
రాజా డీలక్స్ - కరీంనగర్
బృందావన్ - వనపర్తి
మహేశ్వరి - మహబూబ్‌నగర్
కృష్ణ ఎ/సి - సత్తుపల్లి

పవన్ ఎ/సి - నిజామాబాద్
సాయికృష్ణ - కోదాడ
అలంకార్ - సూర్యాపేట
శ్రీనివాస - ఆమన్‌గల్
లక్ష్మీ ఎ/సి - శంకర్‌పల్లి

భువనేశ్వరి - ఐజా
కిన్నెరసాని - ఖమ్మం
శ్రీనివాస - తాండూర్
SSV గణేష్ - షాద్‌నగర్

Contact Nos. 9391013613 / 9849051354

నేడే చూడండి



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ - మూసాపేట్

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

Contact - 9296509333



శ్రీమయూరి
70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
6.15,9.15

నేడే చూడండి



దేవి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట్ 11.00,2.00

శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 1.00,3.30,8.15,10.45
PVR మాదాపూర్ 11.35,2.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR కూకట్‌పల్లి 11.10,1.50,5.00,7.35,10.50
INOX బంజారాహిల్స్ 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
Cinemas - అమీర్‌పేట్ 11.00,1.50,7.40
Cinemas ఎ/సి - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,2.20,7.55,10.45
Cinépolis - అత్తాపూర్ 11.10,2.00,7.35
Cine Planet ఎ/సి - కొంపల్లి 10.50,4.00,7.40
- దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,9.15
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.40,10.40
ASIAN రాధిక ఎ/సి - కాప్రా 1.50,7.40
MULTIPLEX - ఎల్.బి.నగర్ 11.15,4.45,10.15
ASIAN శ్రీదేవిమాల్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30,6.30,9.30
గంగా మల్టీప్లెక్స్ ఎ/సి - గడ్డిఅన్నారం 2.15,9.15
షెహాన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 11.30 AM
స్వప్న ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
సాయికృష్ణ - కరీంగనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్

శ్రీదేవి 70 ఎ/సి - నిజామాబాద్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
దుర్గా కళామందిర్ - జగిత్యాల
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం

ఆదిపరాశక్తి ఆలయంలో భక్తుల కలశపూజ


ఆదిపరాశక్తి ఆలయంలో కలశపూజ నిర్వహిస్తున్న మహిళలు

నస్పూర్: నస్పూర్ మండలం తీగల్పహాడ్ పంచాయతీ పరిధిలోని రాంనగర్ ఆదిపరాశక్తి ఆలయంలో శుక్రవారం కలశ పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో మహిళలు అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు. 108 కలశాలతో మహిళలు పూజలు చేపట్టి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదిపరాశక్తి దేవాలయం కమిటీ అధ్యక్షురాలు వంగల కనుకమ్మ, ప్రధాన పూజారి రవీందర్ శర్మ, సూపర్‌వైజర్ మాదరబోయిన రవి తగిన ఏర్పాట్లు చేశారు. కాగా శ్రావణ మాసం చివరి శుక్రవారం అయినందున నస్పూర్, తీగల్‌పహాడ్ గ్రామ పంచాయతీల పరిధిలోని ఆలయాలకు భక్తులు తరలివచ్చి దేవతమూర్తులను దర్శిం చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


గోదావరిలో పుణ్యస్నానం ఆచరిస్తున్న భక్తులు

బాసరలో భారీగా అక్షర శ్రీకారాలు

ముథోల్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి బాసర శ్రీ సరస్వతీ దేవి ఆలయానికి శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం వేకువజాము నుంచే ఆయా ప్రాంతాల నుంచి భక్తులు బాసరకు చేరుకుని గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. తమ పిల్లలకు అక్షరశ్రీకార పూజలను చేయించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రావణమాసంలో చివరి శుక్రవారం కావడంతో రాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్ర, మహారాష్ట్ర ప్రాంతాల భక్తులు హాజరయ్యారు. ప్రత్యేక అక్షరాభ్యాసం రూ. వెయ్యి టికెట్లు 230, రూ.100 టికెట్లు 650 అమ్ముడయినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అలాగే లడ్డూ, పులిహోర రూపంలో లక్ష 68 వేల రూపాయల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

సంపత్‌కుమార్‌కు ఫొటోగ్రఫీలో అవార్డు


అవార్డుకు ఎంపికైన ఫొటో

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో పీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న పీ.సంపత్‌కుమార్‌కు ఫొటోగ్రఫీలో అవార్డు లభించింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 9న రాష్ట్ర ప్రభుత్వం హరితహారం అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో సంపత్‌కుమార్‌కు రాష్ట్ర స్థాయి కన్సోలేషన్ బహుమతి దక్కింది. గతంలో అంతర్జాతీయ బయోడైవర్సిటీ సదస్సులో సంపత్‌కుమార్ తీసిన ఫొటో జాతీయ స్థాయి అవార్డును కైవసం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం, వివిధ స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో సంపత్‌కుమార్ జాతీయ స్థాయి అవార్డులకు కైవసం చేసుకున్నారు. ఇటీవలనే సింగరేణిలో ప్రజా సంబంధాల శాఖ ద్వారా ఎక్స్‌లెన్సీ అవార్డు, జాతీయ స్థాయి అవార్డును సింగరేణి కైవసం చేసుకోవడంలో సంపత్‌కుమార్ పాత్ర కీలకమైంది. కమ్యూనికేషన్ విభాగంలో పని చేస్తూ సంపత్‌కుమార్ ఎన్నో అవార్డులు సాధిస్తూ సింగరేణికి వన్నె తెస్తున్నారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో అవార్డును అందుకోనున్నారు. కాగా అవార్డును దక్కించుకున్న సంపత్‌కుమార్‌ను శుక్రవారం జీఎం సుభాని, ఎస్ఓటుజీఎం సత్యనారాయణ, డీవైజీఎం పర్సనల్ చిత్తరంజన్, వివిధ డిపార్టుమెంట్ల అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


పతకాలు సాధించిన విద్యార్థులతో ఎస్‌వో, పీఈటీ

దండేపల్లి: హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 13న నిర్వహించిన నాలుగవ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ చాంపియన్ షిప్ అండర్-14, అండర్-16 విభాగాల పోటీల్లో దండేపల్లి కస్తూర్బా విద్యాలయానికి చెందిన ఇద్దరు బాలికలు రాష్ట్రస్థాయి అత్యంత ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రత్యేక ఆధికారి మంజుల, పీఈటి సుజాత తెలిపారు. ఈ మేరకు వారు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచి పతకాలు సాధించినట్లు చెప్పారు. అండర్- 14 విభాగంలో అంజలి హైజంప్‌లో (ప్రథమ స్థానం), అండర్-16 విభాగంలో స్రవంతి హైజంప్‌లో ద్వితీయస్థానంలో ని లిచారని తెలిపారు. కాగా వీరిని శుక్రవారం విద్యాలయంలో పలువురు ఉపాధ్యాయు లతో పాటు విద్యార్థులు అభినందించారు.


వర్షాల కోసం గ్రామ దేవతలకు అభిషేకం

తాంసి: మండలంలో 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో శుక్రవారం గ్రామస్థులు దేవతలకు గంగనీటితో అభిషేయం నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని కప్పర్ల, నిపాని, జామిడి, బండల్‌నాగాపూర్, తాంసి తదితర గ్రామాలకు చెందిన పలువురు రైతులు రాముల గుట్టకు బయలుదేరారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులంతా ఖాళీ నడకన గుట్టపైకి చేరుకున్నారు. ముందుగా రాముల వారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం అక్కడ గుట్టపై ఉన్న కోనేరులో నుంచి నీటిని తీసుకు వచ్చి గ్రామదేవతలకు అభిషేకం నిర్వహించారు. కాగా ఉదయం చిరుజల్లులు కురిసినప్పటికీ భారీ వర్షాలు కురియాలని గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇందులో భాగంగా 2 రోజులుగా కప్పర్ల గ్రామంలో మహా యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం నిర్వీరామంగా కొనసాగింది. వర్షాలు కురుసి తమకు పంటలు బాగా పండాలని గ్రామస్థులు దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుకున్నారు.

ప్రశాంతంగా ఇంటర్వ్యూలు

ఆసిఫాబాద్‌రూరల్: ఆసిఫాబాద్ పట్టణంలో నూతనంగా ప్రారంభమైన అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న పలు పోస్టులకు శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో తహసీల్దార్ భౌమిక్, ఎంపీడీఓ పరికిపళ్ల శ్రీనివాస్, ఎంఈఓ సూర్యప్రకాష్‌లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, అటెండర్ పోస్టులు ఒక్కొక్కటి ఖాళీగా ఉన్నాయి. అలాగే వాచ్‌మెన్ పోస్టులు రెండు ఖాళీగా ఉన్నాయి. 5 పోస్టులకు గాను 88 మంది దరఖాస్తు చేసుకోగా 70 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఈ మేరకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

సల్పల వాగు వెలవెల


వెలవెలబోతున్న సల్పల వాగు పరిసరాలు

కాసిపేట : వర్షభావ పరిస్థితుల కారణంగా మండలంలోని సల్పల వాగు నీరు లేక వెలవెల బోతోంది. వర్షకాలంలో పచ్చని చెట్ల మధ్య గలగల పారుతూ ఆహ్లాదాన్ని పంచే సల్పల వాగు నీరు లేక కళావిహీనంగా మారింది. సల్పల వాగు అందాలను చూసేందుకు జనం వర్షకాలంలో అధిక సంఖ్యలో వచ్చేవారు. కాగా ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో ఆ వైపు ఎవరూ వెళ్లడం లేదు.